జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 16 | హైదరాబాద్, నవంబరు 06 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# భూసమస్యలకు ఇక చెక్..



హైదరాబాద్, నవంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలోని వ్యవసాయ, వ్యవసాయేతర భూములకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలకు ఇక సత్వర పరిష్కారం లభించనుంది. ఇందుకు సంబంధించిన నివేదికలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. వ్యవసాయేతర భూముల కోసం మంత్రి కేటీఆర్ నేతృత్వంలో, వ్యవసాయ భూముల కోసం మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో రాష్ట్ర సర్కారు కేబినెట్ సబ్ కమిటీలను వేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఉన్నతాధికారులు కమిటీకి సమర్పించేందుకు నివేదికలను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ధరణి పోర్టల్‌లో ఎదురవుతున్న సమస్యలపై అధికారులు ఒక నివేదికను సిద్ధం చేసినట్టు తెలిసింది.దీంతోపాటు వ్యవసాయ భూములపైనా అధికారులు దృష్టిసారించారు. మంత్రి కేటీఆర్ నేతృత్వంలో ఏర్పాటైన కేబినెట్ సబ్‌కమిటీ (మిగతా 2లో..)




## డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాలు సీజ్ చేయొద్దు.. హైకోర్టు ఆదేశం!

హైదరాబాద్, నవంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి:ఆల్కాహాల్ సేవించి వాహనం నడపడం ప్రమాదకరం.. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ఎవరైనా మద్యపానం చేయరాదు.. అయితే, అనునిత్యం రద్దీగా ఉండే ట్రాఫిక్ మధ్య వాహన చోదకులు స్పీడ్‌గా వెళ్లడానికి ప్రయత్నిస్తారు. అదే మద్యం మత్తులో ఉంటే మరింత స్పీడ్‌గా వెళుతుంటారు.. అటువంటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ.. దీన్ని నివారించడానికి పోలీసు యంత్రాంగం రాష్ట్ర వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పేరిట వాహన చోదకులను నిలిపి వారు మద్యం సేవించారా.. లేదా.. అన్నది బ్రీత్ ఎనలైజర్ ద్వారా చెక్ చేస్తున్నారు. మద్యం తాగినట్లు తేలితే వెంటనే బైక్ సీజ్ చేస్తున్నారు. అయితే ఇకపై .. బైక్ సీజ్ చేయొద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. మద్యం సేవించి వాహనం నడిపేవారిని అరెస్ట్ చేయొచ్చని తెలిపింది.డ్రంక్ అండ్ డ్రైవ్ విషయమై దాఖలైన 40 రిట్ పిటిషన్లపై విచారణ పూర్తి చేస్తూ జస్టిస్ కే ఎల్ లక్ష్మణ్ సారథ్యంలోని రాష్ట్ర హైకోర్టు పలు మార్గదర్శకాలు జారీ చేసింది. (మిగతా 2లో..)

### కేధార్‌నాద్ ఆలయాన్ని...

# సందర్శించిన మోదీ

### ఆది శంకరాచార్య విగ్రహ ఆవిష్కరణ

ఉత్తరాఖండ్,నవంబరు 05 ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ శుక్రవారం ఉదయం చార్‌ధామ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేదార్‌నాథ్ ఆలయ ప్రాంగణంలో 12 అడుగుల ఎత్తైన ఆదిగురు శంకరాచార్య విగ్రహాన్ని శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 2019లో ఈ విగ్రహానికి సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయి. పురాతన ఆలయంలో ప్రధాని ప్రార్థనలు చేసి 'ఆరతి' నిర్వహించిన అనంతరం మోదీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

**విగ్రహ విశేషాలు..**

ఆదిగురు శంకరాచార్య విగ్రహం 12 ఫీట్ల పొడవు, బరువు 35,000 కిలోలు. దీనిని మైసూర్‌కు చెందిన శిల్పులు క్లోరైట్



స్కిస్ట్‌తో తయారు చేశారు. భీకర వర్షాలు, ఎండలతో పాటు ఎలాంటి ప్రకృతి వైపరిత్యం తలెత్తినా తట్టుకునేలా దీనిని నిర్మించారు. మైసూర్‌కు చెందిన ప్రముఖ శిల్పి యోగిరాజ్ ఈ విగ్రహాన్ని తయారుచేశారు.

**130 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

ఆదిశంకరాచార్య విగ్రహ ఆవిష్కరణ అనంతరం 130 కోట్లతో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేశారు. కేథార్‌నాథ్ టెంపుల్ దగ్గర సరస్వతి రిటనింగ్ వాల్, ఘాట్స్, మంధాకిని రిటనింగ్ వాల్, తీర్థ్ పురోహిత్‌ల గృహ నిర్మాణాలు, గురుధ్ చట్టి బ్రిడ్జ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఆది శంకరాచార్య భక్తులు ఇక్కడ ఎంతో మంది ఉన్నారన్నారు. దేశంలోని అన్ని జ్యోతిర్లింగాలు మనతో అనుసంధానించబడి ఉన్నాయని మోదీ పేర్కొన్నారు.ఇవాళ ఉదయం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో (మిగతా 2లో..)

# 16న మిలియన్ మార్చ్

### ఎవరు అడ్డుకుంటారో చూద్దాం..



## సిటీ సెంట్రల్ లైబ్రరీలో నిరుద్యోగులతో బండి సంజయ్ భేటీ

హైదరాబాద్, నవంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో జాబ్స్ నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్. చిక్కడపల్లిలోని సిటీ సెంట్రల్ లైబ్రరీలో నిరుద్యోగులతో సమావేశం తర్వాత ఆయన మాట్లాడారు. చాలా ఏళ్లుగా అప్పులు తెచ్చి చదువుకుంటున్నామని యువకులు కన్నీరు పెట్టుకున్నారన్నారు. సీఎం ఇంట్లో ఐదు ఉద్యోగాలున్నాయని.. వారికి నెలకు 16 లక్షల జీతం వస్తోందన్నారు. మరి రాష్ట్రంలోని యువకుల సంగతేంటని ప్రశ్నించారు సంజయ్. ఉద్యోగాలు భర్తీ చేయాలంటూ ఈనెల 16 న మిలియన్ మార్చ్ చేపడతామని.. ఎవరు అడ్డుకుంటారో చూస్తామన్నారు.

### ఆర్యన్ డ్రగ్స్ కేసు విచారణ నుంచి

## వాంఖడే తొలగింపు



ముంబై, నవంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి:ఆర్యన్ ఖాన్ డ్రగ్స్ కేసు విచారణకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు విచారణ బాధ్యతల నుంచి సమీర్ వాంఖడేను తొలగించారు. దీనికి సంబంధించి నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో డీజీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సమీర్ వాంఖడేపై తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం వాంఖడే ఆధ్వర్యంలోని ముంబై జోన్ ఆర్యన్ ఖాన్ కేసును విచారిస్తుండగా.. ఇకపై సెంట్రల్ యూనిట్ దర్యాప్తు చేపట్టనుంది. వాంఖడేను తప్పించిన క్రమంలో ఇకపై NCBకి చెందిన ప్రత్యేక బృందం... ఆర్యన్ ఖాన్ వ్యవహారంతో సహా సంబంధం ఉన్న మొత్త 6 కేసుల విచారణను సెంట్రల్ యూనిట్ కు బదలాయించారు. ఎన్సీబీ అధికారి సంజయ్ సింగ్ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు (సిట్) టీం విచారించనుంది.డ్రగ్స్ కేసు బయట పడ్డ నాటి నుంచి వాంఖడేపై మహారాష్ట్ర మంత్రి నవాబ్ మాలిక్ తీవ్ర ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. మరోవైపు ఆర్యన్ ఖాన్ కేసులో సాక్షిగా ఉన్న ప్రభాకర్ సాయిల్ అనే వ్యక్తి కూడా వాంఖడే పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసు నుంచి ఆర్యన్ ఖాన్ ను తప్పించేందుకు సమీర్ వాంఖడే నుంచి రూ.25 కోట్లకు డిమాండ్ వచ్చిందని ప్రభాకర్ తెలిపారు. దీనికి సంబంధించి ప్రభాకర్ అఫిడవిట్ కూడా దాఖలు చేశారు. ఈ కేసు విచారణ నుంచి సమీర్ వాంఖడేను తప్పించినప్పటికీ .. ఎప్పట్లాగానే ఎన్సీబీ ముంబై జోన్ డైరెక్టర్ గా కొనసాగనున్నారు.

## వరి కుప్పవద్దే ఆగిన రైతు గుండె

### ధాన్యం కొనుగోలు కేంద్రం దగ్గరే ప్రాణాలు విడిచిన రైతు



కామారెడ్డి, నవంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి:కామారెడ్డి జిల్లాలో ఓ ధాన్యం కొనుగోలు కేంద్రం దగ్గరే ఓ రైతు ప్రాణాలు వదిలాడు. లింగంపేట్ మండలంలోని వడ్ల కొనుగోలు సెంటర్ దగ్గర ఐలాపూర్ కు చెందిన రైతు భీరయ్య.. ధాన్యం కుప్పపై గుండెపోటుతో కుప్పకూలాడు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట దగ్గరే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. వారం రోజుల కిందట వడ్లను కొనుగోలు సెంటర్ కు తీసుకొచ్చాడు రైతు. రోజూ వడ్ల కుప్ప దగ్గర కాపలా ఉంటున్నాడు. నిన్న రాత్రి ఇంటికి వెళ్లి అన్నం తిని మళ్లీ సెంటర్ కు వచ్చి వడ్ల కుప్ప దగ్గరే నిద్రపోయాడు. ఉదయం రైతు భీరయ్య ఇంటికి రాకపోవటంతో ఆయన భార్య.. కొనుగోలు సెంటర్ కు వచ్చి చూసింది. అప్పటికీ భీరయ్య నిద్ర లేవలేదు. ఆమె ఎంత లేపినా ఆయన మేల్కోలేదు. దీంతో భీరయ్య గుండెపోటుతో చనిపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.ప్రభుత్వం వడ్లు కొంటున్నామని..ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటూ పోతుంది. కానీ గ్రౌండ్ లో పరిస్థితి దారుణంగా ఉందంటున్నారు రైతులు. వడ్లు కొంటున్నారని కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొస్తే అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు అన్నదాతలు. వారం రోజుల నుంచి పడిగాపులు కాస్తూ ఓ రైతు ధాన్యం అమ్ముకోలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




## స్కూటీతో పాటు మహిళను ఈడ్చుకెళ్లిన దున్నపోతు

హైదరాబాద్,నవంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: సదర్ ఉత్సవాలకు సిద్ధమవుతున్న భాగ్యనగరంలో విషాదం చోటు చేసుకుంది. దున్నపోతు హల్‌చల్ చేసింది. రోడ్డుమీదకు వచ్చిన దున్నపోతు కనిపించిన వారిని కనిపించినట్లు కుమ్మేయసాగింది. ఆ వివరాలు..ఖైరతాబాద్ చింతల్‌బస్తీలో ఈ సంఘటన చోటు చేసుకుంది. రోడ్డు మీదకు వచ్చిన దున్నపోతు బీభత్సం సృష్టించింది. దానికి ఎదురుగా కనిపించిన వారి మీదకు పరిగెత్తింది. దున్నపోతును కట్టడి చేయడానికి ప్రయత్నించినప్పటికి వీలు కాలేదు. ఈ క్రమంలో దున్నపోతు స్కూటీతో పాటు మహిళను ఈడ్చుకెళ్లింది. దున్నపోతు దాడిలో మరో ఇద్దరికి గాయాలయ్యాయి. చివరకు కొందరు యువకులు ఖైరతాబాద్ చౌరస్తాలో దున్నపోతును పట్టుకున్నారు.



# పోడు భూముల నమోదుకు సాంకేతిక పరిజ్ఞానం

## జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి




మంచిర్యాల బ్యూరో,నవంబర్ 5, ప్రజాపాలన : జిల్లాలో అటవీ భూములను ఆక్రమించుకుని పోడు వ్యవసాయం సాగు చేస్తున్న రైతులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్–2005 చట్టం ప్రకారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టాల పంపిణీలో సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని భూములు, రైతుల సంబంధిత వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ అధికారిణి శివాని డోంగ్రే, జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, సర్వేయర్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 106 హ్యాబిటేషన్ వున్నాయని, ప్రతి హ్యాబిటేషన్ కి ఒక అటవీ హక్కుల కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని సర్వేయర్లు అందరికీ సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో తగిన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఆర్. ఓ. ఎఫ్. ఆర్.–2005 చట్టం ప్రకారం 2005 సంవత్సరం నుండి పోడు వ్యవసాయం సాగు చేస్తున్న వారి వివరాలను స్వీకరించడం జరుగుతుందని, ప్రతి హ్యాబిటేషన్ లో ఉన్న భూములకు సంబంధించి జి. పి. ఎస్. నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. నెట్ వర్క్ లేని ప్రాంతాలలో ప్రభుత్వం సూచించిన జిపిఎస్ యాప్ ను వినియోగించడం ద్వారా సమీప ప్రాంతాలను గుర్తించవచ్చని, వివరాలు నమోదు చేసే సమయంలో అధికారులు ఖచ్చితంగా సంబంధిత ప్రాంతం నుండే జిపిఎస్ వివరాలను అప్ లోడ్ చేయాలని తెలిపారు. జిల్లాలో 311 గ్రామ పంచాయతీలు ఉండగా 81 గ్రామ పంచాయతీలలో పోడు సాగు కోసం భూ ఆక్రమణ జరిగిందని, ఈ మేరకు సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వివరాలు సేకరించాలని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో అటవీ హక్కుల కమిటీ ల బృందాలు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, విధుల నిర్వహణ కోసం సంబంధిత అధికారులకు కార్యచరణ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు. ఆర్.ఓ. ఎఫ్.ఆర్ – 2005 చట్టంపై ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, శిక్షణ సమయంలో ఏమైనా అనుమానాలు ఉంటే శిక్షకుల వద్ద నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆకాశదీపం ఉత్సవం

మధిర, నవంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: కార్తీక మాస ప్రారంభం సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శ్రీమాన్ శేషాచార్యులు వారి ఆధ్వర్యంలో ఆకాశదీపం ఉత్సవ కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్ మోహన్ రావు మరియు ఆలయ కమిటీ బృందం భక్తులు తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## భూసమస్యలకు ఇక చెక్..

(మొదటి పేజీ తరువాయి)

అనధికారిక లేఅవుట్లు, ఇండ్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ, గ్రామ కంఠం తదితర సమస్యలపై దృష్టిసారించనున్నది. సబ్ కమిటీలు త్వరలో భేటీ అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సమస్యలపై అధికారులు నివేదికలను సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఈ నెల ఒకటో తేదీన రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల్లోని 1. సీలింగ్ భూములు, 2. అసైన్డ్ భూములు, 3. వక్ఫ్ భూములు, 4. దేవాదాయ భూములు, 5. వక్ఫ్ భూములు, 6. అటవీ భూములు, 7. ఇతర ప్రభుత్వ భూములు, 8. గతంలో పట్టాలు మంజూరు చేసిన ప్రభుత్వ భూములు ఇప్పుడు నిషేధిత జాబితాలో కనిపిస్తే ఆ వివరాలు, 9. కోర్టు కేసుల్లో ఉన్న భూములు, 10. లీజులో ఉన్న భూములు, 11. గ్రామ కంఠం భూములు, 12. జీవో 166, జీవో 58 కింద క్రమబద్ధీకరణ కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలు సమగ్రంగా ఇవ్వాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రొఫార్మా పంపించారు. దీంతో క్షేత్రస్థాయి సిబ్బంది ఆయా వివరాలను సేకరిస్తున్నారు. త్వరలోనే జిల్లా స్థాయిలో వివరాలను క్రోడీకరిస్తారని, ఆ తర్వాత రాష్ట్రస్థాయికి పంపుతారని అధికారులు చెప్పారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాలు సీజ్ చేయొద్దు.. హైకోర్టు ఆదేశం!

(మొదటి పేజీ తరువాయి)

**బంధువు.. స్నేహితుడికి సమాచారం ఇవ్వాలి..**

మద్యం సేవించిన వ్యక్తి వాహనం నడుపుతూ ఉంటే, ఆయనతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తి డ్రైవింగ్ చేసేందుకు పోలీసులు అనుమతించాలి.. లేదా వారి బంధువుకు గానీ, స్నేహితుడికి గానీ సమాచారం ఇచ్చి సదరు వాహనం తీసుకెళ్లమని సూచించాలని హైకోర్టు పేర్కొంది. ఈ మార్గదర్శకాలను అమలు చేసే అవకాశం లేనప్పుడు మాత్రమే పోలీసులు సంబంధిత వాహనాన్ని తాత్కాలికంగా తమ ఆధీనంలోకి తీసుకోవాలని సూచించింది. అలా జప్తు చేసిన వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ సమర్పించిన దాని యజమాని, లేదా అధీకృత వ్యక్తికి తదుపరి దాన్ని అప్పగించాల్సి ఉంటుంది.

**3 రోజుల్లో చార్జిషీట్‌తో మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చాలి**

ఇక మద్యం సేవిస్తూ వాహనం డ్రైవ్ చేసిన వ్యక్తిని పోలీసులు మూడు రోజుల్లో చార్జిషీట్ దాఖలు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచాలని జస్టిస్ లక్ష్మణ్ బెంచ్ ఆదేశించింది. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కార చర్యలు చేపడతామని పోలీసులను హెచ్చరించింది. మోటార్ వెహికల్స్ యాక్ట్‌లో గానీ, ఇతర ప్రభుత్వ ఆదేశాల్లో గానీ.. ఒక వ్యక్తి వాహనాన్ని సీజ్ చేసే అధికారం పోలీసులకు లేదని స్పష్టం చేసింది.

## కేధార్‌నాద్ ఆలయాన్ని... సందర్శించిన మోదీ

(మొదటి పేజీ తరువాయి)

బయలుదేరిన డెహ్రాడూన్‌లోని జాలిగ్రాంట్ ఎయిర్‌పోర్టుకు చేరుకొని.. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కేదార్‌నాథ్‌కు చేరుకున్నారు. కేదార్‌నాథ్‌లో ప్రత్యేక పూజల అనంతరం.. ఆది శంకరా చర్యాల విగ్రహాన్ని ఆవిష్కరించారు. 2013 ఉత్తరాఖండ్ వరదల్లో ఆది శంకరాచార్యుల సమాధితో పాటు ఎన్నో కట్టడాలు కొట్టుకుపోయాయి. వాటిని కేంద్రం పునర్నిర్మిస్తోంది. దీనిలో భాగంగానే ఆది శంకరాచార్యుల సమాధికి మరమ్మతులు చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తాం



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి :శుక్రవారం రోజు ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడా గ్రామంలో రైతు వేదిక భవనంలో ప్రసంగిస్తున్న మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పి కృపేష్ గారు. ఎంపీపీ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారి సహకారంతో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారులి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని రైతుబంధు. రైతు బీమా. ఉచిత కరెంటు రుణమాఫీ ధాన్యం కొనుగోలు కేంద్రంలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ఉపయోగించుకొని ఆర్థికంగా స్థిరపడాలని రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా గిట్టుబాటు ధర కలిగించే విధంగా అలాగే రైతులు పంట మార్పిడి ప్రోత్సహించాలని భవిష్యత్తులో వరి సాగు తగ్గించాలని ప్రభుత్వం కల్పిస్తున్న అనేక రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని కోరినారు .రైతు సంఘం అధ్యక్షులు అంజి రెడ్డి. ఏ ఓ వరప్రసాద్ రెడ్డి. ఏఈఓ రఘు .బుగ్గ రాములు. మోహన్ రెడ్డి. రైతులు పాల్గొన్నారు.

## అన్ని యూనియన్లకు సమానంగా గుర్తింపు ఇవ్వాలి

### ఐదు జాతీయ సంఘాల నాయకుల డిమాండ్




బెల్లంపల్లి నవంబరు 5 ప్రజా పాలన ప్రతినిధి: గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన టీబీజీకేఎస్ కు కాలపరిమితి పూర్తయిన సందర్భంగా ప్రతి సమావేశానికి అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలని ఐదు జాతీయ కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం నాడు బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డికి గోలేటి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసింగరేణిలో గుర్తిపుసంఘం తెలంగాణ భోగ్గు గని కార్మిక సంఘం వాస్తవానికి 2017 అక్టోబర్ 5 వ తేదీనా సింగరేణి ఎన్నికలు నిర్వహించగా 2019 అక్టోబర్ 5 నాటికి కాలపరిమితి ముగిసినట్లు రీజినల్ సెంట్రల్ లేబర్ కమిషనర్(ఆర్ఎల్సి)ప్రకటించారనీ, ఇక మీదట బెల్లంపల్లి ఏరియా కార్మిక సమస్యలపై చర్చించడానికి, సమాలోచనలు, సంప్రదింపులు, మరియు ఇతర కార్యక్రమాలకు రిజిస్టర్డ్ కార్మిక సంఘాలకు కూడా అనుమతి ఇవ్వాలని, వారన్నారు. రీజినల్ లేబర్ కమిషనర్ వీటి థామస్ గారు సింగరేణి యజమాన్యానికి ఆదేశాలు జారీచేశారనీ, దాని ఫలితంగా సింగరేణిలో గుర్తిపు సంగం రద్దు ఆర్ ఎల్ సి, సిఫార్సు లేఖ సి%డ%ఎండి శ్రీధర్ కి పంపించారని దానితోగుర్తింపు సంఘం అయిన టీబీజీకేఎస్ కు గుర్తిపు హోదా లేకుండా పోయిందనీ అన్నారు.ఎన్నికలు నిర్వహిచే వరకు అన్ని సంఘాలను చర్చలకు పిలవాలని హెచ్ ఎం ఎస్ ఆధ్వర్యంలో ఐదు జాతీయ సంఘాలు మెమోరాండం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియాహెచ్ ఎం ఎస్ ఉపాధ్యక్షులు పతెం. రాజబాబు, బ్రాచ్ కార్యదర్శి మెంగాని శివారెడ్డి, మంచర్ల శ్రీనివాస్,ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రసిడెంట్ సిద్ధం శెట్టి రాజమౌళి,ఎంబడి చెంద్రశేఖర్,ఉపాధ్యక్షుడు పేరం, శ్రీనివాస్, ఏఐటీయూసీ ఆర్గనైజీగ్ సెక్రటరీ. మారం శ్రీనివాస్, జూపాక .రాజేష్ , కె,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ యూసుఫ్‌ను కలిసిన రమేష్ రాజు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఆఫీస్ కి కొత్తగా నియమితులైన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ యూసుఫ్ ఖాన్ గారిని , మర్యాద పూర్వకంగా కలిసి వారిని అభినందించి, శాలువా తో సన్మానించిన క్లబ్బు .రమేష్ రాజు( డిస్ట్రిక్ట్ సెక్రెటరీ, బ్లడ్ డొనేషన్ క్యాంప్స్). ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు జూనియర్ అసిస్టెంట్ అశోక్ గౌడ్ గారు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న న్యాయవిజ్ఞన సదస్సులు



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్29, ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు ఆజాది కా అమృత్ మహెూత్సవాల్లో బాగంగా న్యాయవిజ్ఞన సదస్సుల ద్వారా చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పస్తున్నారు. శుక్రవారం ముల్కల, ఆర ఆర నగర్ – గుడి పేట్, పాత గుడి పేట్ గ్రామాలలో చట్టాల గురించి వివరిస్తూ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించటం జరిగింది. ఈ సదస్సులో ప్యానల్ న్యాయవాది మేకల రాజన్న పాల్గొని ప్రజలకి పలు చట్టాల గురించి, భూములకు సంబం ధించిన కేసులు,వివిధ రకాల రాజీ కుదుర్చుకోగల కేసుల గురించి వివరిం చారు. అదేవిధంగా వృద్ధుల కు సంబం ధించిన చట్టాల గురించి వివరిస్తూ ఉచిత న్యాయ సలహాల కోసం న్యాయ సేవా ధికార సంస్థని సంప్రదించాలని ప్రజలకి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచి ర్యాల మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ నమూనా కొరకు దరఖాస్తు చేసుకోండి: బోనకల్ తహసిల్దార్

బోనకల్ ,నవంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి: ఎలెక్షన్ కమిషిన్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి తేదీ. 06.11.2021 మరియు 07.11.2021 ఉదయం10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఓటర్ నమూనా స్పెషల్ క్యాంపెన్ డే బోనకల్ మండలం లోని పోలింగ్ స్టేషన్ల నందు నిర్వహించబడును.కావున మీ యొక్క గ్రామం పరిధిలో గల పోలింగ్ స్టేషన్ నందు హాజరు అయి బూత్ లెవల్ అధికారి వద్ద కొత్త ఓటరునమోదు,మరణములు,వలసపోయిన, వివాహము, డబుల్ వున్న వారి ఓట్లను గుర్తించి తొలగింపు చేయుటకు మరియు, పేరు ,ఇంటిపేరు, చిరునామా మరియు అసెంబ్లీ పరిధిలో ఒక పోలింగ్ స్టేషన్ నుండి వేరొక పోలింగ్ స్టేషన్ కు ఓటు బదిలీలకు దరఖాస్తులు నిర్ణీత నమూనాలో తగు ఆధారాలతో దరఖాస్తు చేసుకొనగలరు. కావున ఈ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు వినియోగించుకోవాలని బోనకల్ మండలం తాసిల్దార్ మరియు ఆర్ ఐ లు తెలిపారు.

## మేడ్చల్ జిల్లా బీజేపీ పార్టీ అధికార ప్రతినిధిగా సింగారం కార్తీక్ నియామకం



మేడిపల్లి, నవంబర్5 (ప్రజాపాలన ప్రతినిధి) :మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధిగా ఉప్పల్ కు చెందిన సింగారం కార్తీక్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా బీజేపీ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి సింగారం కార్తీక్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ హుజురాబాద్ బై ఎన్నికల్లో 39వ బూతు ఇన్చార్జిగా, శక్తి కేంద్రం సహ ఇంచార్జిగా ప్రచారం చేసి మాజీ మంత్రివర్యులు, బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో ముఖ్య పాత్ర పోషించడం జరిగిందని పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లాలో బీజేపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవిలో నియమించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మరియు మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గొరిగే కృష్ణ, శామీర్పేట ధర్మ రెడ్డి, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ మరియు ఉప్పల్ డివిజన్అధ్యక్షులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ వారి ప్రత్యేక మెగా క్యాంప్

### బీపీ, షుగర్ పేషెంట్ల కు ఉచిత దంత పరీక్షలు



బోనకల్ ,నవంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలో చావా వెంకటేశ్వర రావు కాంప్లెక్స్ వెనుక గల మెగా శ్రీ హాస్పిటల్ నందు బత్తిని చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో పేద ప్రజల ఆశాజ్యోతి అమరజీవి కామ్రేడ్ తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థంగా బీపీ షుగర్ పేషెంట్ల కు మరియు దంత సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి ఈ మెగా క్యాంపు నిర్వహించబడును. ఈ మెగా క్యాంపు లో నిపుణులైన వైద్యుల చే పరీక్షలు నిర్వహించి కేవలం 100 రూపాయలకే నెలకు సరిపడా మందులు ఇవ్వబడుతుంది. ఈ మెగా క్యాంపు సదవకాశాన్ని మండల ప్రజల తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెగా శ్రీ హాస్పిటల్ నిర్వాహకులు అకెన పవన్ తెలిపారు.

## ఇంటర్ విద్యా కార్యాలయానికి ఇన్వేటర్ బహుకరణ

### ఇంజనీర్ శివ కు కళాశాల సిబ్బంది ఘన సత్కారం



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (ప్రజాపాలన) : జిల్లా ఇంటర్ విద్య కార్యాలయానికి బెంగుళూరు కు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఇన్వేటర్ బహూకరించినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం స్థానిక ఇంటర్ విద్య కార్యాలయంలో నూతనంగా ఇన్వేటర్ ను ప్రారంభించారు. బెంగుళూరుకు చెందిన శివ అనే సాఫ్ట్వేర్ ఇంజనీర్ కార్యాలయానికి అత్యవసర సేవల నిమిత్తం బహూకరించారు. కార్యాలయ సిబ్బంది, పలువురు కళాశాల లెక్చరర్లు శివ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయడానికి సాఫ్ట్వేర్ తదితర రంగాలలోని ప్రముఖులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్ శివ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ సంస్థలకు సేవలందించడం సంతృప్తి నిచ్చిందని, భవిష్యత్తులో మరింతమందిని ఈ సేవలో భాగస్వామ్యులను చేస్తానని అన్నారు. ఈ కార్యాలయంలో కళాశాల ప్రిన్సిపాల్ రాందాస్, అధ్యాపకులు శ్రీనివాస్, సంతోష్, వేణు, సిబ్బంది మంగ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న పూర్వ విద్యార్థుల సమావేశం

బెల్లంపల్లి నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రిన్సిపాల్ ఎం. గోపాల్ అధ్యక్షతన పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల కమిటీ కోఆర్డినేటర్ కాంపల్లి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత 30 ఏళ్ల ఘనమైన చరిత్ర కలిగిన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంచలంచలుగా అభివృద్ధి చెంది న్యాక్ జాతీయస్థాయి గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకుందని, ప్రిన్సిపాల్ తెలిపారు. నాక్ గుర్తింపు లభించినట్లయితే నిధులు సమకూరి కళాశాల మరింత ఉన్నత స్థాయికి, ఎదిగి అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరూ ఎక్కడ ఎక్కడ ఉన్నా ఈ పూర్వ విద్యార్థుల సమావేశ కార్యక్రమానికి హాజరు కావాలని ఆరన కోరారు.

## నీట్ ఎగ్జామ్ లో సీట్ సాధించిన కే హర్షిని ని అభినందించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర, నవంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి:దేశవ్యాప్తంగా జరిగిన నీట్ ఎగ్జాం లో ఎంబీబీస్ సీట్ సాధించిన మధిర ప్రాంతానికి చెందిన సిరిపురం గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ గా పని చేస్తున్న అప్పారావు గారి కూతురు కె. హర్షిని ని ఈ రోజు మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు..అలాగే ఎంబీబీఎస్ బాగా చదివి డాక్టర్ అయి మధిర ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంసెట్టి కిషోర్ మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దారా బాలరాజు సిరిపురం గ్రామ శాఖ అధ్యక్షుడు మరియు సొసైటీ డైరెక్టర్ వనామా పిచ్చియ్య మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు సొసైటీ డైరెక్టర్ కరుణాకర్ రావు కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి మండల నాయకులు కంభంపాటి సుందర రావు కనకపూడి వెంకటేశ్వర్లు ఆదిములం శ్రీనివాసరావు మొదలగు వారు పాల్గొన్నారు

## ఆర్టీఓ కార్యాలయంలో..

# అవినీతి దందా..?

- ఒక వివేకవంతుడైన యంవిఐ కనుసన్నల్లో ..!
- పైసలిస్తే నిబంధనలు పక్కనపెట్టి లైసెన్స్
- కార్యాలయంలో బ్రోకర్ల దే హవా
- ప్రతిరోజూ సాయంత్రం తమతమ వాటాలు సమర్పించుకుంటున్న బ్రోకర్లు
- ఎసిబి అధికారులు దృష్టి సారించాలంటున్న స్థానికులు





**“ ఎసిబి అంటే ఎవరైనా బాధితుడు కంప్లైంట్ఇస్తేనే స్పందిస్తారు..! అనే విదంగా తయారయ్యింది వ్యవస్థ. ఎందుకంటే వారు స్వయంగా రంగంలోకి దిగిన సంఘటన లు చాలా తక్కువ.మంచిర్యాల జిల్లా ఆర్టీఒ కార్యాలయంలో కొందరు ప్రభుత్వ శాఖ ‘వారు’. యథేచ్ఛగా, నిర్భీతిగా, బహిరంగంగా అవినీతి దందా సాగిస్తూ... ఏసీబీని కూడా బురిడీ కొట్టేస్తూ (వారికి దొరక్కుండా తప్పించుకుంటున్న) ఆ అపర అవినీతి ‘చక్రవర్తులు ఉ న్నారని ఇక్కడ కోడై కూస్తున్నారు.”**

మంచిర్యాల బ్యూరో, నవంబర్01, ప్రజాపాలన. ఆ ‘సామ్రాజ్యం’ పేరే...మంచిర్యాలలోని రోడ్డు రవాణా శాఖ కార్యాలయం (ఆర్టీఓ)...! అ క్కడి సిబ్బందే ‘చక్రవర్తులు’...!! అక్కడ అవినీతి దందా ఎలా సాగుతోందో ప్రత్యక్షంగా చూద్దాం.

అతడి పేరు మనోజ్. ఒక ఉద్యోగి. ఇటీవల, ఓ ద్విచక్ర వాహనం కొన్నాడు. అప్పటివరకూ అతడికి డ్రైవింగ్ లైసెన్స్ లేదు. లైసెన్స్ కోసం మంచిర్యాలలోని రోడ్డు రవాణా శాఖ కార్యాలయానికి ఉదయమే వెళ్లాడు. క్యూలో గంటలతరబడి నిల్చున్నాడు. తన ఫైల్‌ను కౌంటర్ చేయించుకున్నాడు. లైసెన్స్ పరీక్ష రాశాడు... ‘ఫెయిలయ్యాడు’..! తనదే పొరపాటు జరిగిందేమోనని అనుకున్నాడు. ఉసూరుమంటూ బయటికొచ్చాడు. సాయంత్రం అయ్యింది ఇంటికి తిరిగి వచ్చాడు. ఇంకో రోజున, ఆఫీస్‌కు సెలవు పెట్టి ఉదయమే వెళ్లాడు. మొదటిసారి వెళ్లినప్పుడు మాదిరిగానే, గంటలతరబడి క్యూలో నిలుచున్నాడు. కౌంటర్ వేయించుకున్నాడు. పరీక్ష రాశాడు. మళ్లీ ‘ఫెయిలయ్యాడు’..!! బయటికొచ్చేసరికి సాయంత్రమైంది.

తనకేమీ అర్థం కాలేదు. తన తరువాత ముగ్గురు స్నేహితులు దరఖాస్తు చేసిన విషయం గుర్తు కొచ్చింది. వాళ్లను కలుసుకున్నాడు. ఆశ్చర్యం...! వాళ్ల ముగ్గురికీ దరఖాస్తు చేసిన రోజునే (లెర్నింగ్) లైసెన్స్ వచ్చిందట...!! తనకు రెండుసార్లు ఎదురైన అనుభవాలను, పడిన అవస్థలను వివరించాడు. ఇదంతా విన్న ఆ స్నేహితులు, మనోజ్ వైపు చూస్తూ పగలబడి నవ్వారు. ఇతడికి ఏమీ అర్థమవడం లేదు. వారి వైపు పిచ్చి చూపులు చూస్తున్నాడు. “కొన్నిచోట్ల, మరీ ముఖ్యంగా ఆర్టీఓ ఆఫీసులో పనులు కావాలంటే.. దక్షిణ సమర్పించుకోక తప్పదన్న విషయం కూడా తెలి యని అజ్ఞానిలాగా ఉన్నావ్. నీ దారిలో నువ్వు వెళితే.. ఈ జన్మలో కూడా లైసెన్స్ సాధించలేవు. మా దారిలో వెళ్లు. వెంటనే రాకపోతే అడుగు”అని, సలహా ఇచ్చారు. ‘ఎవరి’ని కలవాలో చెప్పారు.

### దళారినికలిసినమనోజ్

ఆ ముగ్గురు మిత్రుల్లో ఒకరితో కలిసి రవాణా శాఖ కార్యాలయం వద్దనున్న ఓ దళారి వద్దకు మనోజ్ వెళ్లాడు. “రవాణా శాఖకు చెల్లించాల్సిన ఫీజు ఇంత, కార్యాలయంలోని సిబ్బందికి.. నాకు కలిపి మీరు ఇవ్వాల్సింది ఇంత” అని, లెక్క చెప్పాడు. ఆ దళారి, అడిగినంత ఇచ్చుకున్నాడు మనోజ్. “రేపు వచ్చి లైసెన్స్ తీసుకెళ్లండి” అన్నాడు దళారి. ఏదో ఆలోచిస్తున్న మనోజ్ వైపు ప్రశ్నార్థకంగా చూశాడు. “సెలవు పెట్టడం కుదరదేమోనని...” మనోజ్ వాక్యం పూర్తికాలేదు. ఆ దళారి, పగలబడి నవ్వాడు. “మీ అంతట మీరు వెళితే.. పూట పట్టొచ్చు, రోజు పట్టొచ్చు. అసలు పనే జరగకపోవచ్చు. మా ద్వారా వస్తే... జస్ట్, ఒక్క గంటలోనే పని పూర్తిచేసి పంపిస్తాం” అన్నాడు.

### అజ్ఞానం’ వీడింది, ‘జ్ఞానోదయం’ అయింది

అతడు చెప్పినట్టుగానే, మరుసటి రోజున ఆ దళారి వద్దకు మనోజ్ వెళ్లాడు. అతడి దరఖాస్తుపై ఒక ‘కోడ్’ వేసి, చేతికిచ్చి కార్యాలయంలోకి వెళ్లాలని చెప్పాడు బ్రోకర్. అంతకు ముందు నేరుగా వెళ్లిన తనను చూసి చిరాగ్గా మొహం పెట్టిన అక్కడి ఉద్యోగి... ఇప్పుడు ఆ దరఖాస్తుపై ‘కోడ్’ చూడగానే చిత్రంగా చిరునవ్వు నవ్వాడు. ఆ వెన్వెంటనే పరీక్ష రాయడం... ఉత్తీర్ణుడవడం... లైసెన్స్ చేతికి అందడం... అంతా కేవలం గంటలోపే పూర్తయింది. ‘ఇక్కడ దళారులదే దందా. వారిని ఆశ్రయించకపోతే, దరఖాస్తు ఫైల్.. అంగుళం కూడా ముందుకు కదలదన్నమాట..!’ అనుకుంటూ, తన మిత్రుడికి ఫోన్ చేశాడు. “ఆర్టీఓ కార్యాలయం వంటిచోట్ల పనులు కావాలంటే.. ‘ఆమ్యామ్యా’ సమర్పించుకోవాలని తెలి సింది. ఇక్కడికొచ్చిన తరువాత... నా ‘అజ్ఞానం’ వీడింది, ‘జ్ఞానోదయం’ అయింది...” అని చెప్పాడు. ఇక్కడే, చిన్న సవరణ ఉంది. ఇక్కడ జరుగుతున్న పనుల్లో వందలో దళారులవి 90 ఉంటే, మి గతా పది మాత్రమే ఇతరులవి. కనీసంగా, ఈ పది పనులైనా దళారులతో సంబంధం లేకుండా చేయకపోతే... ‘బాగుండదేమో ’ నని చేస్తున్నారు.

### కోట్లకుపడగలెత్తిన ఒక వివేకవంతుడైన యంవిఐ

ఈ కార్యాలయ సిబ్బంది, దళారుల ‘బాధితులు’ (మనోజ్ లాంటివాళ్ళ)... ‘ఏసీబీ.. ఏమిటిది..? ఇక్కడ ఇంత పబ్లిగ్గా అవినీతి దందా సాగుతుంటే.. ఫిర్యాదులు రావడం లేదా..? వచ్చినా పట్టించుకోవడం లేదా..? తన కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంటే... అక్కడి అధికారి(ఆర్టీఓ) ఏం చేస్తున్నట్టు..?’ అంటూ, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒక వివేకవంతుడైన యంవిఐ కోట్లకు పడగెత్తారట...! రవాణాశాఖ కార్యాలయం చుట్టూ సుమారు 200 మంది వరకు ఏజెంట్లు (దళారులు) ఉన్నారు. వీరిలో కొందరైతే... కేవలం ఈ ‘పనుల’ ద్వారానే కోట్లకు పడగలెత్తారట...! ఇక్కడ ‘సంపాదన’తో వేర్వేరు వ్యాపారులు సాగిస్తున్నారట. వీళ్లే ఇంత సంపాదించారంటే... వీళ్లతో కుమ్మక్కైన ఆ కార్యాలయ అవినీతి సిబ్బంది కూడా ఇంతే స్థాయిలో కోట్లకు పడగలెత్తి ఉండొచ్చేమోనన్నది కొందరు ‘బాధితుల’ అభిప్రాయం-అంచనా. ఈ దళారీ దందా ఎప్పుడు అంతమవుతుందో...? ఈ అవినీతి సామ్రాజ్యం ఎన్నడు కూలుతుందో...? ఈ ‘ఆమ్యామ్యా చక్రవర్తు’లకు చెక్ పెట్టేదెవరో...? వేచిచూద్దాం.

## సేవ యే మా మార్గంసేవ యే మా లక్ష్యం



మధిర నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి : మధిర సేవా సమితి ఆధ్వర్యంలో చిరంజీవి “పందిరి యువాన్” అమెరికాపుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమం లో బియ్యం వితరణ పంపిణీ కార్యక్రమంఆర్కె పౌండేషన్ అనాధాశ్రమం రెడ్డి గార్డెన్ దగ్గరలో వృద్ధుల ఆశ్రమం నందు మదిర సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ చారుగుండ్ల నరసింహామూర్తి ఆర్థిక సహకారంతో వారి మనవడు చిరంజీవి “పందిరి యువాన్పందిరి సుధీర్ హిమాని %ఖూూ% తనయుడు పుట్టినరోజు సందర్భంగా అక్కడ నివసిస్తున్న వృద్ధులకు, వికలాంగులకు, మతిస్థిమితం లేని వారికి వారి తాత-అమ్మమ్మ శ్రీ చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు మూర్తిలక్ష్మి గార్ల చేత ఆశ్రమానికి 50 కేజీల బియ్యం వితరణ చేసి అన్నదానం చేసినారుఈ సందర్భంగా పెద్దలు జిల్లా ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు, మాజీ శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండప అధ్యక్షులు శ్రీ ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ అనాధ ఆశ్రయంలో అనేక మందికి ఆశ్రయం కల్పించడం దీని నిర్వహణ బాధ్యతలు వహిస్తున్న రామకృష్ణ నిస్సి హరిణి మరియు వారి బృందానికి దాతల సహకారంతో ముందుకు నడుపుతున్న వీరందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పల్లపోతు ప్రసాదరావు, వికాస తరంగిణి అధ్యక్షులు కుంచం కృష్ణారావు, ధ్యాన చక్ర హీలింగ్ పీఠం వ్యవస్థాపకులు మహంకాళి రామకృష్ణ తిలక్, చారుగుండ్ల లక్ష్మీ నరసింహమూర్తి, లిఖిత్, యర్రా లక్ష్మణ్, కోమటి సుధాకర్, పబ్బతి రమేష్, బసవరాజు వాసుదేవరావు, దాచేపల్లి రాము, చల్లా సత్యనారాయణ పాల్గొన్నారు

## 42 మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్

**పట్టణ సిఐ రాజశేఖర్**



వికారాబాద్ బ్యూరో 05 నవంబర్ ప్రజాపాలన : పేకాట ఆడుతున్న 42 మంది పేకాట రాయుళ్ళను అరెస్ట్ చేశామని వికారాబాద్ పట్టణ సిఐ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణ పోలీసు కార్యాలయంలో తన ఛాంబర్ లో విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాదులోని 5 స్థలాలో పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం మేరకు మాటువేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని పేర్కొన్నారు. పేకాటరాయుళ్ళ నుండి లక్షా 97వేల 980 రూపాయల నగదుతో పాటు 29 చరవాణులు, 10 బైకులను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. క్యాటరింగ్ గోడౌన్ లో ఓపెన్ ప్లేస్ గేమింగ్ ఆడుతున్న పేకాటరాయుళ్ళను అరెస్టు చేశామని స్పష్టం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ రాజశేఖర్ తెలిపారు.

## యశ్వంతిక మృతిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థచే విచారణ జరిపించాలి



బెల్లంపల్లి నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల అనుమానాస్పదంగా మృతిచెందిన బెల్లంపల్లి పట్టణ రడ గంబాల బస్తీకి చెందిన రాసమల్ల యశ్వంతిక మృతిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ చే విచారణ జరిపించి అసలైన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని యశ్వన్తిక కుటుంబ సభ్యులు గురువారం నాడు పోలీసులను డిమాండ్ చేశారు.గురువారం నాడు బాబు క్యాంపు బస్తీలోని ప్రెస్ క్లబ్ లోయశ్వంతిక తల్లి మాట్లాడుతూ తన కూతురి మృతి పై పలు అనుమానాలున్నాయని పోలీసులకు చెప్పిన పట్టించుకోలేదని వారం రోజుల అనంతరం సాజిద్ మృతదేహం దొరికిందని జైపూర్ పోలీసులు మృతదేహాన్ని చూపించారని కానీ ఆ మృతదేహం సాజీద్ది కాదని అన్నారు. నా ఒక్కగానొక్క కూతుర్ని చిత్రహింసలకు గురిచేసి, నానా ఇబ్బందులు పెట్టి, కొట్టి చంపినట్లుగా మృతదేహంపై గాయాలున్నాయని వాటన్నింటినీ కాదని సాజీద్ కుటుంబాన్ని రక్షించడానికి పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారని ఇప్పటికైనా యశ్వంతిక మృతిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థచే విచారణ జరిపించి సాజిద్ ముఠాకు సంబంధించిన నిజమైన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని అప్పుడే మా కుటుంబానికి న్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సాజిద్ కుటుంబ సభ్యులు మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ వచ్చి వాకబు చేశారే తప్ప ఆ తర్వాత మళ్ళీ కనిపించలేదని ఇదంతా ఒక కట్టుకథగా ఉందని వారన్నారు.ఏది ఏమైనా సాజిద్ మరణించేంత పిరికి వాడు కాదని ఇది ముమ్మాటికీ హత్యే అని ఆత్మ హత్య కాదని సాజిద్ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కూడా ప్రెస్ మీట్ పెట్టి సాజిద్ మృతిపై అనుమానాలున్నాయని ఆరోపణలు చేశారు, ఇదిలా ఉండగా యశ్వంతిక మరణం మిస్టరీ గా ఉందని గ్యాంగ్ రేప్ చేసి చిత్రహింసలు పెట్టి, తల పగలగొట్టి చంపారని యశ్వంతిక తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు, మరి ఈ ఇద్దరి ప్రేమికులను చంపింది ఎవరు? చంపే అంత ఆస్కారం ఎవరికి ఉంటుందని, నిజంగా ఇద్దరి ప్రేమికుల మృతిపై సమగ్ర విచారణ జరిపించి నిజమైన నిందితులను గుర్తించే బాధ్యత పోలీసులదే అని స్థానిక ప్రజలు అంటున్నారు.

## కేశగాని ప్రసాద్ మెమోరియల్ జాగృత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం



బోనకల్ ,నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుండి కింద పడి మరణించిన గౌడన్న కుక్కల నారాయణ కుటుంబానికి కేశగాని ప్రసాద్ మెమోరియల్ జాగృత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఫౌండేషన్ ప్రతినిధి కేశగాని నరసింహారావు గ్రామ సర్పంచ్ ఆళ్ళ పుల్లమ్మ తో కలిసి నారాయణ సతీమణి సాంబ కు పదివేలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం, నల్లగొండ జిల్లాలలో గౌడ వృత్తి దారుల సంక్షేమం కోసం ఖమ్మంలోని జాగృత్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు కేశగాని రాజశేఖర్ గౌడ్ తన తండ్రి కేశగాని ప్రసాద్ జ్ఞాపకార్థం జాగృత్ పౌండేషన్ స్థాపించి వారి సంక్షేమం కోసం 10 లక్షల రూపాయలను హెచ్చించరన్నారు. అందులో భాగంగానే ఖమ్మం, నల్లగొండ జిల్లాలలో గీత కార్మికులకు ఎవరికైనా ప్రమాదం జరిగినప్పుడు, లేదా మరణం సంభవించినప్పుడు జాగృత్ పౌండేషన్ నుండి ఆర్థిక సహాయం తో పాటు వైద్య సహాయాన్ని కూడా అందిస్తున్నారని ఆయన తెలిపారు. గౌడన్నల జీవితం ప్రతిరోజు ప్రాణగండం తో కూడుకున్నదని, నిత్యం దినదినగండంగా ఉన్నవారికి ఏదో రకంగా సహాయపడాలనే ఉద్దేశంతో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆయన సతీమణి డాక్టర్ సృజన లు ఈ ఫౌండేషన్ ను స్థాపించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు .భవిష్యత్తులో కూడా వైద్య పరంగా ఆదుకుంటామని నరసింహారావు తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తోట రామాంజనేయులు, పెద్దబీరవల్లి గ్రామపెద్దలు ఆళ్ళ ప్రసాద్ , కుక్కల కోటేశ్వరరావు, ప్రజా కళాకారుడు జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేద్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 06, నవంబరు 2021

## కోట్లు పెట్టి కొనుక్కున్న గుణపాఠం!

ఇటువంటి సందర్భాలలో ఆయన ఉన్నట్టుండి అంతర్ధానమవుతుంటారు. కొన్ని రోజుల దాకా కనబడరు, వినపడరు. బహుశా, 'ఆ మూల సౌధంబు దాపల' గాయాలకు కట్టు కట్టుకుంటూ, సేద దీరుతూ ఉంటారు. ఆత్మవిమర్శ ఎక్కడ అవసరమవుతుందోనన్న భయంతో అస్మదీయులు, కొండంతను గోరంత చేసి చూపించే ప్రయత్నంలో మునిగిపోతారు. తివాచీ కిందికి ఊడ్చేయడానికి ఇది కాసింత కసవు కాదు కదా, దుమ్ము లేపిన గాలివాన!తెలంగాణలో ఇప్పట్లో అధికారంలోకి రాలేని భారతీయ జనతాపార్టీలోకి చేరాక, ఈటల రాజేందర్ హుజూరాబాద్‌లో గెలిస్తేనేమి, ఓడిపోతేనేమి, పెద్దగా రాజకీయ పర్యవసానాలేమీ ఉండవు అని మొదట అనిపించింది కానీ, అంత తేలికగాపోకుండా తెలంగాణ రాష్ట్రసమితి అధినేతే, ఈ ఎన్నికలను మహాసంగ్రామంగా తీర్చిదిద్దారు. ఈ పోరాటానికి పెద్ద అర్థాన్ని ఆయనే కల్పించారు. తాను, తన బలగమూ, సమస్త కోశాగారమూ, తన ప్రతిష్ఠా పణంగా పెట్టి జూదానికి దిగారు. కృష్ణ తులాభారం లాగా, ఎంత సొమ్మూ ఓటరును తూచలేకపోయింది. ధనమూ, అధికారమూ, అహంకారమూ తప్ప మరేమీ లేని దుర్బలత్వంలో అధికారపక్షం పడిపోయింది. భూకంప కేంద్రం ఎక్కడ ఉన్నా, ప్రకంపనలు యావత్ తెలంగాణను కుదిపివేశాయి. గెలిచింది, రాజేందర్ అనే అసమ్మతివాదా? భారతీయ జనతాపార్టీ అనే రాజకీయ పార్టీయా? ఇక్కడ వ్యక్తమయింది, ఒక స్థానిక నాయకుడికి ప్రజలకు నడుమ ఉన్న దుర్భేద్య సంబంధమా? లేక, ఒక సార్వజనీన ఆగ్రహపు నమూనానా? హుజూరాబాద్ ఫలితంలో ప్రస్ఫుటమైన విలువ ఏదైనా ఉన్నదంటే, అది జనాభిప్రాయానికి, భాగస్వామ్యానికి స్థానం లేని అధికార రాజకీయం ఎప్పటికైనా దెబ్బతినవలసిందేనన్నది. తమ ప్రాంతం మీద, చరిత్ర మీద, సంస్కృతి మీద, స్థానిక ప్రయోజనాల మీద గాఢమైన అనురక్తిని రగిలించి రాజకీయాలను నిర్వహించిన ఉద్యమ నాయకుడు, తన ఓటర్లను డబ్బుతోను, మాయతోను ప్రలోభపెట్టడానికి, హీనపరచడానికి వేల కోట్లను కుమ్మరించడం, సొంత గొంతు పెగిల్చినందుకు సాటి పోరాటకారుడిని పగబట్టినట్టు వేధించడం ఊహకు కూడా అందని దుర్మార్గాలు. ఎన్నిక ఫలితం ఆంతర్యాన్ని సరిగ్గా గ్రహించగలిగితే, ప్రజల నిరసన పూర్వక నిరాకరణ అర్థమవుతుంది. అర్థం చేసుకోవడానికి అహం అడ్డువస్తే, నిరాకరణ తిరస్కరణ అవుతుంది. ఈటల రాజేందర్ అనే నాయకుడి ఉద్యమ ప్రతిష్ఠ, ప్రభుత్వంలో ఉంటూనే ఆయన వ్యక్తం చేస్తూ వచ్చిన కించిత్ అసమ్మతి, ఇవి ఇవ్వగలిగే ప్రతిఘటన కంటె, ఎక్కువ ప్రతిఘటన హుజూరాబాద్ ఓటర్లు ఇచ్చారు. ఇందుకు భారతీయ జనతాపార్టీ బలం కారణమని చెప్పలేము. ప్రచారంలో, విజయంలో ఆ పార్టీ నాయకుల, కార్యకర్తల దోహదం ఉన్నది కానీ, ఆ నియోజకవర్గంలో ఆ పార్టీకి గతంలో ఉన్న పునాది ఏమంత గొప్పది కాదన్నది తెలిసిందే. హుజూరాబాద్ ఫలితం తనకున్న జనాదేశాన్ని పునరుద్ఘాటించాలని ముఖ్యమంత్రి అనుకున్నట్టే, ఆయన వ్యవహారసరళిపై తమ వ్యతిరేకతను స్పష్టం చేయాలని అక్కడి ఓటర్లూ అనుకున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే, చాలా చోట్ల ఓటర్లు అటువంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేయవచ్చు. ఏ పార్టీ అని కాదు. అధికారపక్షానికి ఎవరు ఎదురు నిలవగలిగితే వారిని ఎంచుకోవడానికి సిద్ధపడవచ్చు. విప్లవ ఉద్యమాలకు ఒకనాడు పుట్టినిల్లుగా ఉన్న నియోజకవర్గంలో జనం బిజెపికి ఓటుచేయడానికి కూడా వెనుకాడకపోవడంలో ఒక మతలబు ఉన్నది, ఏలినవారు తెలుసుకుంటే! తెలంగాణ రాష్ట్రసమితి ప్రభుత్వానికి, దాని అధినేతకు రాజేందర్ విజయం ఒకటో నెంబరు ప్రమాద సూచికను ఎగురవేసిందనుకుందాం. మరి రాజేందర్ ప్రయాణం ఎంతవరకు వచ్చింది? అది ఫలవంతమయిందా? ఈటల రాజేందర్ స్వతంత్రంగా నిలబడి, తెలంగాణ అధికారపార్టీలోని అసమ్మతిని ఆకర్షించే కేంద్రం అయితే బాగుండేదన్న అభిప్రాయం మొదట్లో వ్యక్తమయింది. అందులో చాలా కష్టనష్టాలు ఉండవచ్చు. ఆస్తులు పూర్తి వివాదంలోకి వెళ్లే ప్రమాదం ఉండవచ్చు. జైలుకు కూడా వెళ్లవలసి రావచ్చు. అయినా, ధిక్కారంతో ముందుకు వెడితే, అందుకు తగ్గ ఫలితం కూడా ఉండేది. తన నాయకత్వంలో కొత్త రాజకీయ సమీకరణ జరిగి ఉండేది.. అది తనకే కాదు, తెలంగాణకు కూడా తప్పిపోయిన అవకాశం. కానీ, నాటి పరిస్థితులపై రాజేందర్ మదింపు భిన్నంగా ఉన్నది. శత్రువు కర్కశత్వాన్ని భరించలేమనుకున్నప్పుడు, అందుకు తగ్గ ఆలోచనలు రావడం సహజం. సొంతంగా నిలబడలేనని భావించిన రాజేందర్ తనకు రక్షణ కోసం ఒక జాతీయపార్టీని ఆశ్రయించారు. నిజానికి, రాజేందర్ బిజెపిలో చేరిన తరువాత, ఆయనపై ప్రభుత్వం నుంచి ప్రత్యక్ష వేధింపులు తగ్గాయి. పరోక్ష నిఘాలు, గూఢచర్యాలు, అనుచరుల కొనుగోళు వంటివి సరే. కానీ, తాను కోరుకున్న రక్షణ రాజేందర్‌కు లభించినట్టే ఉన్నది. కానీ, ఆయనను చేరదీసిన పార్టీ, సమీప భవిష్యత్తులో తెలంగాణ అధికారపీఠాన్ని చేరుకోగలిగినది కాదు. తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికల్లో ఓటములు, గెలిచిన ప్రజాప్రతినిధుల ఫిరాయింపులు తప్ప సానుకూల వాతావరణం లేనప్పటికీ కాంగ్రెస్ పార్టీయే ప్రతిపక్ష స్థాయిలో ఉన్నది. ఇప్పటికే ఉన్న అనేకమంది సీనియర్ నాయకులను, అందులోనూ బిసి నాయకులను కాదని రాజేందర్‌కు బిజెపిలో ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తుందా? అన్నది చూడాలి. అది కాక, భారతీయ జనతాపార్టీకి తెలంగాణలో మరొక ఇబ్బంది ఉన్నది. తాము అధికారానికి రావడమే వారి ప్రథమ లక్ష్యం. అట్లా కాని పక్షంలో, టిఆర్ఎస్ అధికారంలో ఉండడమే వారికి అనుకూలం. వచ్చే సాధారణ ఎన్నికల్లో అవసరమైతే నాలుగు స్థానాలు మద్దతు ఇవ్వడానికి టిఆర్ఎస్ పనికివస్తుంది కానీ, కాంగ్రెస్ కాదుగా! రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత పెరుగుతున్న కొద్దీ, కాంగ్రెస్, బిజెపి రెండూ దాన్ని తమకు అనుకూలంగా మళ్లించుకోవడానికి ప్రయత్నిస్తాయి. కాంగ్రెస్ బలం పుంజుకుంటున్నట్టు కనిపిస్తే, బిజెపి టిఆర్ఎస్‌తో సామరస్యాన్నే కోరుకోవచ్చు. ఈ పరిస్థితి ఈటల రాజేందర్‌కు ఏమంత అనుకూలమైనది కాదు. బిజెపిలో చేరబోయే ముందు కూడా ఆయన, బిజెపికి, టిఆర్ఎస్‌కు ఉన్న అవగాహన గురించి ఆందోళన చెందారు. హుజూరాబాద్ ఫలితం వచ్చిన వెంటనే మీడియాతో మాట్లాడుతూ, తన భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రాజేందర్ ప్రకటించారు. దానికి పార్టీ నుంచి సహకారం లభిస్తుందా లేదా జాతీయపార్టీలో స్వతంత్ర కార్యాచరణకు ఉండే పరిమితులేమిటి అనేవి క్రమంగా తెలిసివచ్చే విషయాలు. హుజూరాబాద్ ప్రచారంలో బిజెపి నేత లెవరూ, వారి తరహాలో సాంప్రదాయిక ప్రసంగాలు చేయలేదు. రాజేందర్ అభ్యర్థన మేరకు కావచ్చు, కొన్ని అంశాలకు మాత్రమే ఆ ప్రచారం పరిమితమయింది. కెసిఆర్ కుటుంబపాలన, వ్యవహారసరళి వంటి అంశాలపై బండి సంజయ్ ఉపన్యాసం జనరంజకంగాను, ప్రభావశీలంగానూ ఉండింది. ఒక్క నిర్దిష్ట నియోజకవర్గం కోసం ప్రత్యేక తరహాలో ప్రచారం జరగడానికి అనుమతించిన భారతీయ జనతాపార్టీ నాయకత్వం, తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేక వ్యూహరచన చేసి, బిసిల రాజకీయాధికారాన్ని ముందుకు తీసుకురాగలిగితే, రాజేందర్‌కు, బిజెపిలోని ఇతర నేతలకు కూడా లక్ష్యశుద్ధితో కూడిన రాజకీయ కార్యక్రమం సమకూరుతుంది. అప్పుడు కూడా, ఆ పార్టీ తన మతపరమైన అంశాలపై వక్కాణింపును పక్కకు పెట్టాలి. ఇదంతా జరగడానికి అవకాశాలు తక్కువ కాబట్టి, బిజెపి, రాజేందర్‌ల మధ్య సమన్వయం నల్లేరు మీద నడక కాకపోవచ్చును. ఈ విజయం అందించిన విశ్వాసం, రాజేందర్‌లోని సంకోచాలని, తటపటాయింపులను కొంత తొలగించి ఉండవచ్చు. తననింత బాధించిన రాజకీయ శక్తిపై గట్టి పోరాటానికి ఆయన ఉపక్రమిస్తారని అర్థమవుతూనే ఉన్నది. కానీ, బిజెపిలో ఉన్న రాజేందర్ వైపు టిఆర్ఎస్‌లోని బాధితుల సమీకరణ జరుగుతుందా? ఈ మొత్తం క్రమం అంతా టిఆర్ఎస్‌లోని విధేయులను, రహస్య అవిధేయులను భయపెట్టిందేమో కూడా! రాజేందర్ ఏవో తంటాలు పడి, మరో పార్టీని చేరుకుని, తానూ కొంత ఖర్చు పెట్టుకుని నెగ్గుకు వచ్చాడు కానీ, అది అందరికీ సాధ్యం కాదని, అంత యాతన తాము పడ లేమని అధికులు పాఠం తీసుకున్నారేమో? అటువంటి భయాన్ని అందరిలో ప్రతిష్ఠించడానికే అధినేత హుజూరాబాద్‌పై ఇంతగా గురిపెట్టారేమో? తెలంగాణ రాష్ట్రసమితిలో విధేయతల సరళిలో ఇకపై వచ్చే మార్పులను జాగ్రత్తగా గమనించవలసి ఉన్నది. కొత్తగా తోకలు ఝాడించగలిగే ధైర్యం ఎవరిలో నన్నా కనిపిస్తోందా? అట్లా కనిపించే తోకలను కత్తిరించే దమ్ము ఇక మీదట అధినేతకు ఉంటుందా? ఏది ఏమయినా, రానున్న రోజులలో తెలంగాణ రాజకీయాలు రంజుగా మారనున్నాయనిపిస్తోంది.

# క్రిప్టో కరెన్సీల చిక్కుముడులు

ఇటీవల కాలంలో బిట్‌కాయిన్, ఇతర ప్రైవేట్ క్రిప్టో కరెన్సీలు ఉరకలు వేస్తున్నాయి. గతంలో కన్నా బిట్ కాయిన్ ఎక్కువగా పరుగులు తీయడానికి భారత్‌లో రిటైల్ పెట్టుబడిదారులు ఇందులో పెద్ద యెత్తున పాల్గొంటుండడమే కారణమని తెలుస్తోంది. క్రిప్టో కరెన్సీ మారకంపై ఆంక్షలు విధిస్తూ ఏప్రిల్ 6, 2018న భారత రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన ఉత్తర్వులను సుప్రీం కోర్టు కొట్టివేసినప్పటి నుండి అంటే 2020 నుండి, భారత్‌లో దేశీయ క్రిప్టో కరెన్సీ మార్పిడుల రద్దీ అనేక రెట్లు పెరిగింది. అయినా, చాలా మంది భావిస్తున్నట్లుగా బిట్ కాయిన్ ఇతర క్రిప్టో కరెన్సీల భవితవ్యం ఏమంత దివ్యంగా వుండకపోవచ్చు.



### ఎందుకీ వేలం వెర్రి?

క్రిప్టో కరెన్సీల్లో అత్యంత ముఖ్యమైన అంశం వాటి సరఫరా పరిమితంగా వుండడడం. దీనికోసం ఎగబడేవారు ఎక్కువగా ఉండడం. అనూహ్యమైన రీతిలో పెద్ద మొత్తంలో డబ్బును సృష్టించే కేంద్ర బ్యాంకులు ఉన్న ఈ ప్రపంచంలో తమ సంపదను కాపాడుకునేందుకు మదుపరులు తమ సంపదను ప్రత్యామ్నాయ ఆస్తుల రూపంలో దాచుకునేందుకు దారులు వెతకడం సాధారణంగా జరుగుతుంది. అయితే వీటి సరఫరా అంత సులువుగా జరిగేది కాదు. కేంద్ర బ్యాంకులు డబ్బు విపరీతంగా సృష్టించడం వల్ల అన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇది ప్రత్యామ్నాయ ఆస్తులను కరెన్సీలుగా ఆమోదించే ధోరణుల పెరుగుదలకూ దారి తీస్తుంది. కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో డబ్బు సృష్టించినపుడు... కేవలం ఆహారం, ఇతర నిత్యావసర సరుకులు, కార్లు వంటి వస్తువుల ధరలే కాదు, డబ్బుకు ప్రత్యామ్నాయ రూపాలుగా భావించే బంగారం, వెండి ధరలు కూడా పెరుగుతాయి. అయితే, బిట్ కాయిన్ విలువ వివిధ ఊహాజనితమైన వేలం వెర్రికి మించి పెరగడానికి ఇదే కాకుండా ఇంకా చాలా కారణాలున్నాయి.క్రిప్టో కరెన్సీలను డబ్బుగా ఆమోదించాలంటే వాటి కొరత ఒక్కటే కారణం అని చెప్పలేం. ఏ సంపదకైనా దాని వినియోగ విలువ లేదా మారక విలువ అనేది తప్పనిసరిగా వుండాలి. అప్పుడే దానికి ప్రాథమికంగా ఏ విలువైనా వుంటుంది. తిరిగి ఈ ప్రాథమిక విలువ సుదీర్ఘకాలంలో ఈ ఆస్తుల ధరల్లో ప్రతిఫలించాలి. ఉదాహరణకు, స్టాక్స్ మరియు బాండ్లకు మారక విలువ వుంటుంది. అంటే ఈ ఆస్తుల నుండి భవిష్యత్తులో నగదు లభిస్తుందనే నమ్మకం వుంటుంది. చమురు, ఉక్కు వంటి వస్తువులకు వినియోగ విలువ వుంటుంది. ఎందుకంటే, వాహనాలు నడిపేందుకు, రియల్ ఎస్టేట్ ఆస్తులను నిర్మించేందుకు వీటిని ఉపయోగిస్తారు. బిట్ కాయిన్ ఇతర క్రిప్టో కరెన్సీల కొరత వుండవచ్చు కానీ, వీటికి వినియోగ విలువ లేదా మారక విలువ వుందా అంటే ప్రశ్నార్థకమే. బంగారం, వెండి వంటివి ద్రవ్యోల్బణ సమయాల్లో సాంప్రదాయంగా మనకు ఉపయోగపడుతున్నాయి. ఎందుకంటే వాటికి ప్రాథమిక విలువ వుంది. ఆభరణాలుగా, నగదుగా వాటిని ఉపయోగించుకోవచ్చు. కానీ బిట్‌కాయిన్, ఇతర క్రిప్టో కరెన్సీల వల్ల ప్రత్యక్షంగా ఎలాంటి వినియోగ విలువా లేదు. లేదా గణనీయంగా మారక విలువా లేదు. క్రిప్టో కరెన్సీలు ఇప్పుడున్న గరిష్ట విలువను స్థిరపరచుకునే అవకాశం లేదు. మౌలికంగా దానికి అంతటి ప్రాధాన్యత లేకపోవడమే అందుకు కారణం.అయినా, ఇప్పటికీ కొందరు పెరుగుతున్న క్రిప్టో కరెన్సీ విలువను చూసి భవిష్యత్తులో కరెన్సీగా దీనికే ఒక విలువ ఉంటుందని భావిస్తున్నారు. భవిష్యత్తులో ప్రైవేట్ కరెన్సీని నగదుగా ఆమోదించే పరిస్థితులు తలెత్తవచ్చని అంటున్నారు, అందువల్ల బిట్‌కాయిన్ విలువను పెంచుకుంటూ పోవడం పెట్టుబడిదారులకు సాధ్యమైంది. అదలా ఉంచితే, అన్ని పెట్టుబడులు ఎప్పుడూ భవిష్యత్‌వైపే దృష్టి సారిస్తాయి. క్రిప్టో కరెన్సీ విలువల్లో తీవ్రంగా ఒడుదుడుకులు వుండడాన్ని కూడా ఎవరైనా ఆమోదించాల్సి వుంటుంది. అయితే క్రిప్టో కరెన్సీ మార్కెట్ కొత్తదైనందున, పైగా ఆ మార్కెట్‌కు ఎలాంటి ద్రవ్య స్వభావం లేనందున వాటి ప్రాథమిక విలువల్లో ఒడిదుడుకులు ఎదురైనా వాటితో సంబంధం లేనట్లు కనిపిస్తుంది. అయితే, వస్తువులు, సేవలకు మారుగా మరింత ఎక్కువగా క్రిప్టో కరెన్సీలను ఆమోదిస్తున్నట్లైతే వాటిపై ప్రభుత్వాలు కుప్పకూలే అవకాశాలు మరింత ఎక్కువగా వుంటాయి.

### నగదు జారీ

డబ్బును ముద్రించి విడుదలజేయడంలో ప్రభుత్వాలు (కేంద్ర బ్యాంకులు) గుత్తాధిపత్యాన్ని కలిగి వుండడమే వారు అధికారాన్ని, ప్రాబల్యాన్ని కలిగి వుండడానికి మూలాధారంగా వుంది. ఇది, ప్రభుత్వాలు తమ బడ్జెట్ లోటులకు నిధులను నమకూర్చడానికి అనుమతిస్తుంది. ముఖ్యంగా ప్రస్తుతం తలెత్తిన కరోనా మహమ్మారి వంటి సంక్షోభ సమయాల్లో అనూహ్యమైన రీతిలో పన్ను రాబడులు దెబ్బ తిన్నపుడు ఇది పనికొస్తుంది. ఇది, ఆర్థిక వ్యవస్థలో పెరిగిన డిమాండ్‌ను ఎదుర్కొనాల్సిన పరిస్థితుల్లో నగదు సరఫరాలో మార్పులు తీసుకురావడానికి కూడా కేంద్ర బ్యాంకులను అనుమతిస్తుంది. ముఖ్యంగా చెప్పాలంటే, నగదుపై గుత్తాధిపత్య నియంత్రణ అనేది కరెన్సీల సరఫరాలను పెంచడం ద్వారా ప్రభుత్వాలు పరోక్షంగా పౌరులపై పన్ను వేయడానికి అనుమతిస్తుంది. ఆ రకంగా వాటికి విలువ తగ్గిపోతుంది. బిట్ కాయిన్ వంటి క్రిప్టో కరెన్సీలు మారక మాధ్యమంగా అమెరికా డాలరు వంటి ఫియట్ కరెన్సీలను సవాలు చేయబోతున్నట్లైతే అవి, తప్పనిసరిగా ముద్రించడానికి, ఖర్చు చేయడానికి ప్రభుత్వానికి గల అధికారాన్ని కూడా సవాలు చేస్తాయి. దీనిని ప్రభుత్వాలు ఎక్కువ కాలం సహించవు. మారక మాధ్యమంగా వుండకుండా, కేవలం ఊహాజనిత ఆస్తిగా కొనసాగినంత కాలం మాత్రమే ఈ క్రిప్టో కరెన్సీలను ఆ ప్రభుత్వాలు అనుమతిస్తాయి. క్రిప్టో కరెన్సీలకు వ్యతిరేకంగా తమ అణచివేత చర్యలను ప్రభుత్వాలు సమర్థించుకుంటాయని చెప్పడం కాదు. అన్ని క్రిప్టో కరెన్సీలపైనా చైనా ఇటీవల పూర్తి నిషేధం విధించింది. పైగా తమ కేంద్ర బ్యాంక్ ద్వారా డిజిటల్ మనీని జారీ చేసే ఆలోచన కూడా చేస్తోంది. ఫియట్ కరెన్సీలకు ప్రైవేట్ ప్రత్యామ్నాయాలను చూపించడం వల్ల మారక మాధ్యమంగా ఏ కరెన్సీని ఉపయోగించుకోవాలో ఎంపిక చేసుకోవడానికి ప్రజలకు అవకాశం వుంటుంది. డబ్బులో స్వేచ్ఛా మార్కెట్ పోటీ ప్రయోజనాలను ఆర్థికవేత్త ఫ్రెడరిక్ హాయక్ 'ది డీ నేషనలైజేషన్ ఆఫ్ మనీ'లో వివరించారు. ఇందులో ముఖ్యమైన అంశమేమంటే, వినియోగదారుల డిమాండ్లను నెరవేర్చడంలో కరెన్సీల మధ్య పోటీ వల్ల విచక్షణారహితంగా ముద్రించే ఫియట్ కరెన్సీలతో ఎలాంటి ఉపయోగం వుండబోదని వినియోగదారులు నిర్ధారిస్తారు. ఇది ప్రభుత్వాలను బెంబేలెత్తిస్తున్నది. అందుకే దీనిని ఎలాగైనా అడ్డుకోవాలని అవి నానా తంటాలు పడుతున్నాయి.

# మాటలు సరే! చేతల మాటేమిటి?

ప్రపంచంలోని 20 భారీ ఆర్థిక వ్యవస్థలు... అంతా కలిపితే అంతర్జాతీయ వాణిజ్యంలో 75 నుంచి 80 శాతం ఉన్న దేశాలు... ప్రపంచ జనాభాలో మూడింట రెండొంతుల జనాభాకూ, ప్రపంచ భూభాగంలో దాదాపు సగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వాల అధినేతలు ఒక్కచోట కలిస్తే? ప్రపంచ పరిణామాలు, పర్యావరణ, వాణిజ్య సమస్యలపై రెండు రోజులు చర్చిస్తే? ఐరోపా సమాజం, మరో 19 దేశాల అంతర్ ప్రభుత్వవేదికగా ఏర్పాటైన 'జి–20' దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుకు ప్రాధాన్యం అందుకే! ఇటలీ రాజధాని రోమ్‌లో అక్టోబర్ చివర 2 రోజులు జరిగిన ఈ సదస్సులో గత రెండేళ్ళలో తొలిసారిగా దేశాధినేతలు వ్యక్తిగతంగా కలిశారు. మరి, ఈ సదస్సు ఆశించిన ఫలితాలు అందించిందా అంటే అవుననలేం. భూతాప పెరుగుదలను 1.5 డిగ్రీల లోగానే నియంత్రిస్తామంటూ నేతలు లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. కానీ, కర్బన తటస్థతను సాధించేందుకు కచ్చితమైన తుది గడువు పెట్టనే లేదు. కేవలం ఉద్గారాల్ని తగ్గిస్తే చాలదని తెలిసినా, కార్యాచరణ శూన్యం. అందుకే, 'ప్రజలు, ప్రపంచం, సౌభాగ్యం' ఇతివృత్తంగా సాగిన ఈ సదస్సుతో కొంత ఆశ, ఎంతో నిరాశ మిగిలాయి. 2015 నాటి ప్యారిస్ వాతావరణ ఒప్పందానికి తగ్గట్టు దీర్ఘకాలిక పర్యావరణ లక్ష్యాలను పెట్టుకోవాలనీ, శుద్ధమైన విద్యుత్ జనకాలకు త్వరితగతిన మారాలనీ సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఇటలీ ప్రధాని పేర్కొన్నారు. కానీ, ప్రపంచంలో మూడింట రెండు వంతులకు పైగా గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలకు కారణమైన ఈ 20 దేశాల గ్రూపు స్పష్టమైన తుది గడువుతో ముందుకు రాలేదు. కోవిడ్‌పై పోరు, ఆరోగ్య వసతుల మెరుగుదల, ఆర్థిక సహకారాన్ని పెంచుకోవడం లాంటి వివిధ అంశాలపై ప్రపంచ నేతలు చర్చించారు. కానీ, రష్యా, చైనాలు తమ ప్రతినిధుల్ని ఈ సదస్సుకు పంపనే లేదు. వివిధ కారణాలతో మెక్సికో, జపాన్, దక్షిణాఫ్రికా నేతలు హాజరు కానే లేదు. వర్ధమాన దేశాలు పర్యావరణహిత ఇంధన లక్ష్యాన్ని చేరుకొనేలా ఏటా 100 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 7.49 లక్షల కోట్లు) సాయం అందించడానికి కట్టుబడి ఉన్నట్టు 'జి–20' ప్రకటించింది. కానీ, బొగ్గుతో నడిచే విద్యుత్కేంద్రాలకు అంతర్జాతీయ ఆర్థిక సాయం ఆపేస్తామన్న నేతలు తమ దేశంలో అలాంటి విద్యుదుత్పత్తికి ఎప్పుడు స్వస్తి పలుకుతారో మాట ఇవ్వనే లేదు. ప్రపంచ నేతలు ఎంతసేపటికీ బరువైన మాటలతో గారడీ చేస్తున్నారన్నది గ్రేటా థన్‌బెర్గ్ లాంటి పలువురు పర్యావరణ ఉద్యమకారుల వాదన. 'జి–20' సదస్సులో అధినేతల తుది ప్రకటన సైతం వారి వాదనకు తగ్గట్టే ఉంది. అదే విచారకరం. సదస్సు ముగింపు వేళ... పర్యావరణ సంక్షోభంలో తరచూ విస్మరణకు గురయ్యే మూడు మౌలిక అంశాలను గుర్తు చేస్తూ ఉద్యమకారులు థన్‌బెర్గ్, వానెస్సా నకాటే బహిరంగ లేఖ రాశారు. పర్యావరణ సంక్షోభంపై జాగు చేయడానికి లేదన్నారు. ఏ పరిష్కారమైనా సరే పర్యావరణ మార్పు వల్ల తీవ్ర దుష్పరిణామాలు ఎదుర్కొంటున్న వారికి న్యాయం చేసేదిగా ఉండాలన్నారు. అత్యంత భారీగా కాలుష్యం చేస్తున్నవారు తమ ఉద్గారాలపై అసంపూర్ణమైన గణాంకాలు చెప్పి, తప్పించుకుంటున్నారని ఆరోపించడం గమనార్హం. ఈ 16వ 'జి 20' సదస్సుకు హాజరైన భారత ప్రధాని మోదీ విడిగా పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు జరిపారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు, సింగపూర్ ప్రధాని సహా పలువురితో సమావేశమయ్యారు. వర్ధమాన ఆర్థిక వ్యవస్థల్లోని హరిత ప్రాజెక్టులకు అభివృద్ధి




చెందిన దేశాలు తమ స్థూల జాతీయోత్పత్తిలో కనీసం ఒక శాతం ఆర్థిక సాయం అందించడం లక్ష్యంగా పెట్టుకోవాలని మోదీ పేర్కొన్నారు. చైనా వ్యతిరేకించడంతో ఆగిన న్యూక్లియర్ సప్లయిర్స్ గ్రూప్ సభ్యత్వాన్ని భారత్‌కు ఇవ్వాలనీ, అలాగే అవసరమైన సాంకేతికతను అందించాలనీ, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలను భారత్ చేరుకోవడం వాటితో ముడిపడి ఉందనీ వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ తేల్చేశారు. భారత్ అలా తన వాదన వినిపించడం బాగానే ఉంది. సదస్సు ఫలవంతమైందన్న మోదీ మాటలను ఆ మేరకే అర్థం చేసుకోవాలేమో! ఎందుకంటే, పర్యావరణ అంశాలపై పెట్టుకున్న అనేక ఆశలను 'జి 20' సదస్సు నెరవేర్చనేలేదని సాక్షాత్తూ ఐరాస ప్రధాన కార్యదర్శే అనేశారు. వెనువెంటనే గ్లాస్గోలో జరుగుతున్న 'కాప్–26' సదస్సులోనైనా మెరుగైన ఫలితాలు వస్తాయన్నదే ఇక మిగిలిన ఆశ. ఈ ఏడాది చివరికే జనాభాలో 40 శాతానికి కోవిడ్ టీకాల లాంటి మాటలైతే 'జి–20' దేశాధినేతలు అన్నారు. ధనిక, బీద దేశాల మధ్య టీకాల అందుబాటులో తేడాలను తగ్గించే వ్యూహం లేదు. ప్రస్తుతం ప్రపంచం ముంగిట ఉన్న పర్యావరణ అత్యవసర పరిస్థితి పరిష్కారంలోనూ అదే ధోరణి. రోమ్ నుంచి నేరుగా గ్లాస్గోలో 'కాప్–26'కు వారు హాజరవుతున్నారు. అక్కడ 100కు పైగా దేశాల నేతలతో రెండు రోజులు చర్చలు... గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను తగ్గించే బృహత్ ప్రణాళికపై రెండు వారాల పాటు అధికారుల మల్లగుల్లాలు. కానీ, పర్యావరణ సంక్షోభంపై విజయం సాధించాలంటే ప్రగాఢమైన వాంఛ, మరింత పకడ్బందీ కార్యాచరణ అవసరం. వివిధ దేశాధినేతల సమష్టి రాజకీయ సంకల్పంతోనే అది సాధ్యం. అందుకు ప్రధాన భాగస్వామ్యదేశాల మధ్య నమ్మకం కీలకం. కానీ, ప్రపంచంలో అత్యధిక స్థాయిలో కర్బన ఉద్గారాలకు కారణమైన చైనా పక్షాన అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 'కాప్–26'కు హాజరవడం లేదు. లిఖితపూర్వక ప్రకటనతోనే సరిపెడుతున్నారు. ఇలాంటివి ఎన్నో. అందుకే, నిన్నటి 'జి–20' లానే, నేటి 'కాప్–26'లోనూ అద్భుతమైన ఫలితాలు ఆశించడం కష్టమే. సదస్సులన్నీ అరుదైన ఫోటో సందర్భాలుగానే మిగిలితే, అసలు సమస్యలు తీరేదెలా?

## చీకటి పై వెలుగు, చెడు పై మంచికి ప్రతీక దీపావళి

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 05 నవంబర్ ప్రజాపాలన : చీకటిపై వెలుగు, చెడుపై మంచి, నిరాశపై ఆశ యొక్క విజయాన్ని సూచించే పండుగ దీపావళి అని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం రాత్రి వికారాబాద్ పట్టణ కేంద్రంలోని వివిధ వ్యాపార దుకాణాలలో ఏర్పాటు చేసిన లక్ష్మీ పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనమందరం ఇళ్లలో, దుకాణాలలో దీపాలు, కొవ్వొత్తులను వెలిగించి, సంపద, అదృష్టం, శ్రేయస్సుకు ప్రతీక అయిన లక్ష్మీ దేవిని ప్రత్యేకంగా పూజిస్తామన్నారు. వికారాబాద్ నియోజవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, సిరి సంపదలు సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడు మృతి



బోనకల్, నవంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండల కేంద్రంలో స్థానిక రైల్వే సబ్ స్టేషన్ దగ్గర్లో రాయన పేట గ్రామానికి చెందిన తోటపల్లి నరేష్ ( 23) అనే వ్యక్తి శుక్రవారం తెల్లవారుజామున రైలు కిందపడి మృతి చెందాడు. నరేష్ డెలివరీ డాట్కామ్ లో కొరియర్ బాయ్ గా పని చేస్తున్నాడని వారి బంధువులు తెలిపినారు. నరేష్ మరణ వార్త తెలియగానే వారి కుటుంబంలో విషాదఛాయలు మొదలయ్యాయి. నరేష్ మరణవార్త వారి గ్రామంలో తెలియగానే గ్రామ ప్రజలు నరేష్ కుటుంబానికి వారి తల్లిదండ్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితుడి మరణానికి కారణం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సిహెచ్పి ల పనితీరుపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ మీటింగ్



మందమర్రి నవంబర్ 05 ప్రజాపానల ప్రతినిది: మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయలంలో సిహెచ్పి ల పనితీరుపై వీడియో కాన్ఫనర్స్ ద్వారా పనితీరుపై జియం (సిడిఎన్)అడ్వైజర్ మైనింగ్, డైరెక్టర్లు రివ్యూ మీటింగ్ నిర్వహించారు, నవంబర్ నెలలో ఎన్ని రేకులు చేయాలనే దానిపై సూచించడం జరిగింది. ఒసిలలో కంపెనీ షావల్స్ ఎలా పనిచేస్తునాయని, ఎన్ని గంటలు పనిచేస్తున్నాయని అడిగి తెలుసుకోవడం జరిగింది, ఒసిలలో పనిచేసే షావల్స్ పనిగంటలు పెంచాలని డైరెక్టర్లు సూసించారు. ఈ కార్యక్రమంలోమందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, ఎస్ ఒ టు జియం గోపాల్ సింగ్ ఎజియం (ఇ అండ్ ఎం) రామ మూర్తి, డిజియం రాజన్న, సిహెచ్ పి ఇన్చార్జిలు , ఒసి అదికారులు ఇతర అదికారులు పాల్గొన్నారు.

## డబ్ల్యూ పి ఎస్, జిఎ కో ఆర్డినేటర్ ఎంపికకు అర్హులు దరఖాస్తు చేసుకోండి:పియం

మందమర్రి నవంబర్ 05 ప్రజాపాలన ప్రతినిది: మందమర్రి ఏరియా డబ్ల్యూ పి ఎస్, జిఎ కో ఆర్డినేటర్ ఎంపికకు అర్హులైన క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని ఇట్టి దరఖాస్తులు 6వతేది సాయంత్రం 4గంటల లోపు జియం డిస్పాచ్లో అందజేయాలని పియం కోరారు.

## వివిధ పోలీసు స్టేషన్లో ఉన్న వాహనాలకు వేలంపాట: ఎస్పీ సిందూశర్మ



జగిత్యాల, నవంబర్ 05 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులతో ఉన్న వాహనాలను వేలం వేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సింధుశర్మ స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 263 వాహనాలను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వేలం వేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ అధికారిక ఫేస్ బుక్ ట్విట్టర్లలో వాహనాల పూర్తి వివరాలు వాహనాల యజమానులు ఆరు నెలల్లోగా ధ్రువీకరణ పత్రాలు చూపించి పొందవచ్చన్నారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో వివిధ కేసులలో ఉన్న వాహనాలు గుర్తు తెలియని వాహనాలు జిల్లా పోలీస్ కార్యాలయంకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాల కోసం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆర్ఐ నవీన్ నంబర్న 9849663123 సంప్రదించాలని కోరారు.

## వల్లంపల్లి గ్రామంలో సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చెన్నమానేని రమేష్ బాబు, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల, నవంబర్, 05 ( ప్రజాపాలన ప్రతినిధి): మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో 33/11%ఎజ% సబ్ స్టేషన్ ను వేములవాడ ఎమ్మెల్యే చెన్నమానేని రమేష్ బాబు, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ కలిసి ప్రారంభించినారు. అనంతరం ప్యాక్స్ వారి అధ్వరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, వల్లంపల్లి మండల పరిషత్ పాఠశాల ను సందర్శించి పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ హరిచారన్ రావు, ఎంపీపీ ఉమాదేవి, సర్పంచ్ సమత నవీన్ ఎంపీటీసీ మమత, ప్యాక్స్ చైర్మన్ రవీందర్ రావు, ఉప సర్పంచ్ భూమేష్, వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలని కాపాడాలి: ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్



బీరుపూర్, నవంబర్ 05 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ మంగేల గ్రామంలోని గోండుగూడెంలో గుస్సాడీ దండారి ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివాసీ బిడ్డల సంస్కృతీ సంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివాసీల పండగల్లో అతి ముఖ్యమైన దీపావళి పండగను వారం రోజుల పాటు ఆదివాసీ గ్రామాల్లో జరుపుకుంటారని తమ ఆరాధ్య దైవాలకు మొక్కులు చెల్లించుకొని గుస్సాడీ దండారి నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకుంటారని గుర్తు చేశారు. ఆదివాసీల అభ్యున్నతికోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం తాల్లధర్మారం కమ్మునూర్ లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించాగ రేకులపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటీసీ పాత పద్మారమేష్ సర్పంచ్ ఎలుగందుల లక్ష్మీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు వైస్ ఎంపీపీ భలుమురి లక్ష్మణ్ రావు మాజీ ఎంపిపి కొలుముల రమణ గ్రామ సర్పంచ్ చుంచు శారదనరేందర్ ప్యాక్స్ చైర్మన్ పోల్సాని నవిన్ రావు ఉప సర్పంచ్ దుంపేట వెంకటేష్ ఆదివాసీ రాష్ట్ర నాయకులు చిక్రం భీంరావు తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు చిక్రం మారుతి పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేష్ సర్పంచులు నల్ల మహిపాల్ రెడ్డి రిక్కల ప్రభాకర్ అజ్మీర ప్రభాకర్ బోడ స్వప్న సీపతి రమేష్ బందెల మరియా పర్వతం రమేష్ పుర్క రాంచందర్ కిషన్ వినోద్ శీలం రమేష్ గాజర్ల రాంచందర్ గౌడ్ శంకర్ మాజీ జడ్పీటీసీ ముక్క శంకర్ ఆదివాసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ అందరి బాధ్యత కొడిమ్యాల ఎస్సై కె. శివాని రెడ్డి




కొడిమ్యాల, నవంబర్ 05( ప్రజా పాలన ప్రతినిధి): శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కొడిమ్యాల మండల ఎస్సై శివాని రెడ్డి తెలిపారు. శుక్రవారం కొడిమ్యాల మండల కేంద్రంలో గల స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కె.శివాని రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, హత్యలు, మట్కా,జూదం, గంజాయి,డ్రగ్స్,మరియు, ట్రిపుల్ డ్రైవింగ్,ఓవర్ స్పీడ్, బహిరంగ మద్యపానం ,సరియగు పత్రాలు లేని వాహనదారులు,మైనర్ లు వాహనాలు నడపడం,హెల్మెట్ లేని డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్,బాల కార్మికులు మొదలగు విషయాల పై మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ అందరి బాధ్యత అని తెలుపుతూ మండల కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, రద్దీ ప్రదేశాల్లో ఇప్పటికే సీసీ కెమెరాలు ఉన్నాయని నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని తెలిపారు.ప్రజలు ఎలాంటి భయం లేకుండా నేరుగా ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించాలని తెలిపారు. అంతేకాకుండా నేరాల నియంత్రణకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పలు కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపి జగిత్యాల జిల్లాలోనే కొడిమ్యాల మండలాన్ని నెంబర్ వన్ గా నిలిపేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ రిపోర్టర్ ఆంధ్ర జ్యోతి కంచర్ల రాములు ఐ.జె.యు కొడిమ్యాల మండల అధ్యక్షులు టి.యూ,డబ్ల్యూ,143 హేచ్ కొడిమ్యాల మండల ప్రధాన కార్యదర్శి నాంపెల్లి.మల్లేశం, మెట్రో ఉదయం కొండూరు సురేష్,పీపుల్స్ లీడర్ చిలుక రమేష్,ప్రజాపక్షం మొర్రి లింగమూర్తి,నమస్తే కొండూరు మహేష్, ప్రజాపాలన చెన్నూరు గంగాధర్, ప్రజాకలం చెన్న దేవేందర్,వీ6 బర్ల నరేష్,మైత్రి సతీష్ రావు,రాజ్ న్యూస్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## కోటమర్పల్లిలో వ్యాక్సినేషన్ పూర్తి చేయాలి: ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్



వికారాబాద్ బ్యూరో 05 నవంబర్ ప్రజాపాలన : కోటమర్పల్లి గ్రామంలో కోవిడ్ 19 వ్యాక్సినేషన్ త్వరగా పూర్తి చేయాలని మర్పల్లి మండల ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్ సూచించారు. శుక్రవారం మర్పల్లి మండల పరిధిలోని కోటమర్పల్లి గ్రామంలోని వ్యాక్సినేషన్ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రాచన్న ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరికీ ఓటు హక్కు కల్పించాలని సూచించారు. బండప్రాంతంలో మట్టి పోసి పల్లెప్రకృతి పనులు వేగవంతం చేయాలన్నారు. పల్లెప్రకృతి వనంలో 4000 మొక్కలు నాటించాలని సర్పంచ్ విజయలక్ష్మి రాచన్న, కార్యదర్శి స్వప్నకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి రాచన్న, ఏపీవో అంజిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కంఠమహేశ్వర స్వామి కి బోనాలు



యాదాద్రి నవంబర్ 5 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమేన శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో మహిళలు వారు సాంప్రదాయ దుస్తులు ధరించి శ్రీ కంఠమహేశ్వర స్వామికి నైవేద్యం వండి రంగు రంగులతో బోనాల అలంకరించి బోనమెత్తుకొని గ్రామబొడ్రాయి వరకు చేరుకొని ఊరేగింపుగా డబ్బు చప్పట్లతో శివసత్తుల ఆట పాటలతో బయలుదేరి స్వామి వారికి నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గంధమల్ల గోపాల్ గౌడ్,బాలగోని నరసింహ,పబ్బు బిక్షపతి, బోడిగె సుదర్శన్,గంధమల్ల దానయ్య,బొడిగె మైసయ్య, బొడిగె నరసింహ,ఆనంద్, గంధమల్ల నరసింహ,బొంగు నరసింహ,మునుకుంట్ల రమేష్,గంధమల్ల బ్రహ్మయ్య,బొడిగె వెంకటేశం, సాయిలు,బక్కయ్య, లింగస్వామి,గంగాపురం రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై నిర్లక్ష్యం వీడాలి



కొనుగోళ్ల గడువును వెంటనే ప్రకటించాలి సిపిఎం యాదాద్రి నవంబర్ 5 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి శుక్రవారంమార్కెట్లలో రైతులు ధాన్యము పోసి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కొనుగోలు విషయంలో ఒక గడువును ప్రకటించి ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడు ప్రారంభిస్తారో రైతులకు చెప్పాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు పోసిన ధాన్యాన్ని పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడుతూ వలిగొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని,మరో వైపు అకాల వర్షాల వల్ల ధాన్యం మొత్తం తడిసి రంగు మారే పరిస్థితి వచ్చిందని వెంటనే కొనుగోళ్లను ప్రారంభించాలని తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని, మరోవైపు యాసింగి సీజన్ ప్రారంభం అవుతున్నటువంటి సందర్భంలో నేటికి దాన్యం కొనుగోలు చేసే విషయంలో ప్రభుత్వం ఏమాత్రం ఎలాంటి ప్రకటన చేయకపోవడం దుర్మార్గమని దీనివల్ల రైతులు నెలల తరబడి మార్కెట్లలో ధాన్యం కాపలాకాస్తూ ఉండాలా అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వానికి రైతుల పట్ల కపట ప్రేమ తప్ప చిత్తశుద్ధి లేదన్నారు ధాన్యం నెలల తరబడి మార్కెట్లలో ఉండటంవల్ల వాటిపై కప్పే పాలిథిన్ కవర్ల కిరాయిలవల్ల రైతులు మరింత నష్టపోతారని వెంటనే కొనుగోళ్లు ప్రారంభించి గడువును ప్రకటించాలని, మార్కెట్లలో పాలిథిన్ కవర్లను రైతులకు ప్రభుత్వమే అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.ధాన్యం కొనుగోళ్లు ఈనెల 10 లోపు ప్రారంభం చేయకపోతే రైతులను సమీకరించి రోడ్డు పై బైఠాయిస్తామని రోడ్లని డ్రిగబంధనం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు తొర్పునూరి శంకరయ్య,రైతులు ఎల్లయ్య,మల్ల శ్రీకాంత్,నరేష్, శ్రీనివాస్,శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు




బీరుపూర్, నవంబర్ 05 (ప్రజాపాలన ప్రతినిధి) అఓధిక అమృత్ మహోత్సవ్ లో భాగంగా పాన్ ఇండియా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బీరుపూర్ మండల్ తాళ్ళధర్మారం రేకులపల్లి చిత్రవేణి గూడెం గ్రామాల్లో ప్రముఖ న్యాయవాది గుర్నాథమ్ మధుకర్ పర్యటించి జ్ఞాన విజ్ఞాన సదస్సులను నిర్వహించారు. కుల నిర్ములన మహిళలపై హత్యాచారాలు బాల్య వివాహాలు బాలికలపై అఘాయిత్యాలు మత్తు పదార్థాలకు యువత అలవాటు పడి కేసుల పాలై జీవితాలను కోర్టులకు అంకితం చేయవద్దని పలు కేసులకు సంబంధించిన చట్టాలు వాటి సెక్షన్లపై న్యాయవాది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎలగందుల లక్ష్మీ చిక్రం సుగుణ నల్ల మహిపాల్ రెడ్డి ఉప సర్పంచ్ కాసారపు రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



బీరుపూర్, నవంబరు 05 (ప్రజాపాలన ప్రతినిధి ): సారంగాపూర్ మండల్ పెంబట్ల నాగునూరు రంగపేట లక్ష్మీదెవిపల్లి రేచపల్లి సారంగాపూర్ తదితర గ్రామాల్లో ఐకేపీ ప్యాక్స్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ కోలా జమునశ్రీనివాస్ జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వాసల వెంకటేశం సర్పంచులు గుర్రాల రాజేందర్ రెడ్డి ఎడ్మల జయ బొడ్డుపల్లి రాజన్న దమ్మ గంగు బెక్కెం జమున పాంపర్తి లక్ష్మీ ఎంపీటీసీలు భూక్య లావణ్య మలేపు విమల ఏలేటి మమత పాక్స్ ఛైర్మన్లు అధ్యక్షులు ఏలేటి నర్సింహారెడ్డి మల్లారెడ్డి ఏపీఎం రజిత అమీర్ పంచాయతీ కార్యదర్శులు సిఎలు సిసిలు మహిళలు నాయకులు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్ నాయకులు



మేడిపల్లి, నవంబర్5 (ప్రజాపాలన ప్రతినిధి) :దీపావళి పండుగను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూధన్ రెడ్డి, కొంపల్లి రవీందర్ ముదిరాజ్, గోపి, శ్రీనివాసులు ఉప్పల్ ఎమ్మెల్యే బ్టేతి సుభాష్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని మిఠాయి తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మేరు సంఘం 13 వ మహాసభ ఆహ్వానం



కొడిమ్యాల, నవంబర్ 05 (ప్రజాపాలన ప్రతినిధి):దసరా దీపావళి ఆత్మీయ సమ్మేళనం, వివాహ పరిచయ వేదిక మరియు 13 వ మహా సభ 2021 పురస్కరించుకొని కార్యదర్శి అయిన రాగిల్ల సత్యనారాయణ గారు వచ్చి జగిత్యాల జిల్లా కోడిమ్యల మండల మేర సంఘాన్ని తేదీ: 07/11/ 2021 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు ఎగ్జిబిషన్ గ్రౌండ్ నాంపల్లి, హైదరా బాదు లో జరుగు మేరు మహాసభకు ఆహ్వానించడం జరిగినది, ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దీకొండ పెద్ద గంగాధర్, అధ్యక్షులు దీకొండ గంగాధర్, ఉపాధ్యక్షుడు సోమ నరసయ్య, ప్రధాన కార్యదర్శి రాపర్తి సత్యం, కోశాధికారి రామగిరి లక్ష్మణ్, మరియు కార్యవర్గ సభ్యులు గట్ల రాజన్న,దీకొండా గంగాధర్ (డి జి ఆర్) రాపర్తి నరసింహారావు,సోమ వెంకటి, సోమా గంగాధర్, దీకొండ చంద్రశేఖర్, దీకొండ శ్రీనివాస్, దీకొండ గణేష్, దీకొండ వివేక్, రాపర్తి నవీన్, దీకొండ సంతోష్ మరియు సభ్యులు పాల్గొనడం జరిగింది.

## కమల్ రాజు కృషితో సీఎం రిలీజ్ ఫండ్ చెక్కులు పంపిణీ



మధిర నవంబర్ఐదో తారీకు ప్రజా పాలన ప్రతినిధి జిల్లాప రిషత్ చైర్మన్ మరియు మధిర నియోజకవర్గ ఇంచార్జ్ కృషితో 60000 వేల రూపాయలు విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మధిర మున్సిపాలిటీలోని 17వ వార్డు లో వారి ఆదేశాల మేరకు తిరునగరి కొండల్ రావు 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి అరిగే రజనీ చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో టి ఆర్ ఎస్ పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు 17వ వార్డు డివిజన్ అధ్యక్షుడు దోప్ప రామకృష్ణ టిఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి నరసింహారావు మల్లెల కోటేశ్వరరావు బాబురావు టిఆర్ఎస్ మహిళా నాయకురాలు మల్లెల పద్మ సాలి కళ యశోద లంక పద్మ తదితరులు పాల్గొన్నారు

## తక్కలపెల్లి గ్రామంలో అభివృద్ధి పనులు..

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల, నవంబర్ 05 ( ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల రురల్ మండలం తక్కలపెల్లి గ్రామంలో 3 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో సీసీ రోడ్ కి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ భూమి పూజ చేసినారు. అనంతరం గ్రామానికి చెందిన సల్లూరి గీతాంజలి కి ముఖ్యమంత్రి సహాయక నీది నుండి మంజూరు అయిన 16,000/- రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీపీ రాజేంద్రప్రసాద్, ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు, సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, మాజీ ఎఎంసి చైర్మన్ దశరథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఎల్లా రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లా రైతు బంధు సభ్యులు బలముకుందా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ మండలంలో దళిత బందు అమలు చేయాలి:

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి



వెల్గటూర్, నవంబర్ 05 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి అద్వర్యంలో ధర్మపురి నియోజకవర్గంలోని దళితులకు దళిత బంధు పథకం వెంటనే అమలు చేయాలి అని వెల్గటూర్ తాసిల్దార్ కు శుక్రవారం రోజు వినతి పత్రం అందజేశారు. అలాగే 57 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని మరియు అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అమలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, ఉప సర్పంచ్ గుండా టి సందీప్ రెడ్డి,శ్రీకాంత్ రావు,గోల తిరుపతి,మన్నె జితేందర్,బోరకుంట రాజయ్య, సంతోష్,సురేష్,గుర్రాల శ్రావణ్ రెడ్డి.గోనె మహేందర్ రెడ్డి, గుర్రాల సతీష్ రెడ్డి,జీరెడ్డి మహేంధ్ర రెడ్డి.జూపాక ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## పెట్రోలు రహిత ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహనాల షోరూం

### మాజీ మంత్రి బిజెపి నాయకులు డాక్టర్ ఎ.చంద్రశేఖర్



వికారాబాద్ బ్యూరో 05 నవంబర్ ప్రజాపాలన : పెట్రోలు రహిత ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహనాల షోరూంను ప్రారంభించామని మాజీ మంత్రి బిజెపి నాయకులు డాక్టర్ ఎ.చంద్రశేఖర్ అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లి సమీపంలో గల పెట్రోలు పంపుకు ఎదురుగా ఎసిఆర్ ఇవి మోటర్స్ షోరూంను వ్యవస్థాపకుడు ఆగం సాయిచరణ్ ఆధ్వర్యంలో ప్రమీల చంద్రశేఖర్ లతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం ఇంధనం ధరలు పెరుగుతున్న దృష్ట్యా ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహనాలే శ్రేష్ఠమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, పోలీసుల పరిశీలన ఉండదని స్పష్టం చేశారు. ఫ్రాంక్లెన్ ఈవి కంపెనీకి చెందిన ఈ ఛార్జింగ్ బైక్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే సగటున గంటకు 45 కి.మీ. వేగంతో 100 కి.మీ. వరకు మైలేజ్, 2 సంవత్సరాలు బ్యాటరీ గ్యారంటీతో అందుబాటులో ఉంటుందన్నారు. కళాశాల విద్యార్థులు, గృహావసరాలదారులు, ఇంధనం ఖర్చు చేయకూడదనుకునే వారందరికి ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. సరసమైన ధరలు, ఆకర్షణీయమైన రంగులతో వాహనదారులను ఆకర్షించే ఎలక్ట్రానిక్ బైకులు షోరూంలో అందుబాటులో ఉన్నాయన్నారు.

## బాదిత నిరుద్యోగి కుటుంబానికి మాజీ ఎమ్మెల్సీ ఆర్థిక సహాయం



మంచిర్యాల బ్యూరో, నవంబర్ 05, ప్రజాపాలన :ప్రభుత్వ ఉద్యోగ అవకాశం రాక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న కోటపల్లి మండలం గ్రామానికి చెందిన ఆసంపల్లి మహేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు లక్ష రూపాయలు అందజేశారు. శుక్రవారం ఆయన మృతుని ఇంటిని సందర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. చెన్నూరు నియోజకవర్గం కోటపల్లి మండలం బొబ్బరిచిలుక గ్రామానికి చెందిన ఆసంపల్లి మహేష్ ప్రభుత్వ ఉద్యోగం కోసం నిరీక్షించి చివరకు విసిగివేసారి అక్టోబర్ 31వ తేదీన ఆత్మహత్య చేసుకున్నావిషయం తెలిసిందే. ఉద్యోగం రాని కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు మహేష్ కుటుంబ సభ్యులు వెల్లడించారు. నిరుపేద కుటుంబానికి చెందిన మహేష్ కుటుంబాన్ని ఆదుకోవాలనే మంచి మనసుతో మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు బొబ్బరిచిలుకకు వెళ్ళి లక్ష రూపాయల నగదును మహేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో యువతకు ఉద్యోగాలు రాక పోవడంతో నిరుద్యోగులు ఆత్మహత్య లకు పాల్పడు తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఐతే ఆత్మహత్య లు నిరుద్యోగుల సమస్యల కు పరిస్కారం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పరిస్కారం చేస్తుందని పేర్కొన్నారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తానని అధైర్యపడవద్దు అంటూ ఆయన భరోసా కల్పించారు.

## డిజిటల్ ఫోటో స్టూడియో ను ప్రారంభించిన మునిసిపల్ వైస్ చైర్మన్



బెల్లంపల్లి, నవంబర్ 5, ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలో మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభు డిజిటల్ ఫోటో స్టూడియోను శుక్రవారం నాడు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ భత్తుల సుదర్శన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమకున్న నైపుణ్యంతో స్వతహాగా ఉపాధి అవకాశాలు కల్పించుకొని అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. బెల్లంపల్లి పట్టణంలో డిజిటల్ ఫోటో స్టూడియోను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఇక నుండి దూరప్రాంతాలకు పోవాల్సిన అవసరం లేకుండా బెల్లంపల్లి లోనే మనకు కావలసిన ఫోటోలను పొందే విధంగా స్టూడియో ఏర్పాటు చేయడం గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సుకే శిని భరద్వాజ్ (శంకర్ సింగ్), రాముల్ నాయక్, దామెర శ్రీనివాస్, బెల్లంపల్లి పట్టణ టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రేవెల్లి విజయ్, టీఆర్ఎస్ నాయకులు పుల్లూరీ మోహన్ ,శంకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు వైద్యాధికారుల దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తుకారం



వికారాబాద్ బ్యూరో 05 నవంబర్ ప్రజాపాలన : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో 15 మెడికల్ ఆఫీసర్ల పోస్టులు భర్తీ కొరకు కాంట్రాక్టు పద్ధతిన ఒక సంవత్సరం పాటు పని చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తుకారం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు యం. బి. బి. ఎస్. విద్యతో పాటు అట్టి సర్టిఫికెట్ ఎపి, టిఎస్ మెడికల్ రిజిస్ట్రేషన్ కౌన్సిల్ లో నమోదై ఉండాలన్నారు. అర్హులైన అభ్యర్థులు బయో - డాటాతో పాటు అన్ని సర్టిఫికెట్ల ధ్రువీకరణ పత్రాలను ఈనెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు సాయంత్రం 5:00 గంటల లోపు జిల్లా వైద్య అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నెలకు రూ.40,270/- వేతనం చెల్లించబడునని, అవసరమైన మార్గదర్శకాల కొరకు https://vikarabad.telangana.gov.in వెబ్ సైట్ నుండి సమాచారం పొందవచ్చని అయన తెలియజేసినారు.

## ఓటరు జాబితా పరిశీలకులుగా

## ఐఏఎస్ అధికారి చంపాలాల్: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 05 నవంబర్ ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఐఏఎస్ చంపాలాల్ ను వికారాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులుగా నియమించడం జరిగిందని, వారు ఈనెల 7న (ఆదివారం) రోజు ఉదయం 11:00 గంటలకు ఓటురు జాబితా పరిశీలన నిమిత్తం రానున్నారని జిల్లా కలెక్టర్ నిఖిల ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 11:00 గంటలకు స్థానిక శాసన సభ్యులు, ఎంపీలతో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇట్టి సమావేశంలో వారు ప్రజా ప్రతినిధులతో ఓటురు జాబితాపై సందేహాలు, అక్షేపణలను స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలకు కూడా ఓటురు జాబితాపై ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే పరిశీలకులను నేరుగా 8247329903 నెంబర్ కు వారికి కాల్ చేసి సంప్రదించవచ్చని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



వెల్గటూర్, నవంబర్ 05 (ప్రజాపాలన ప్రతినిధి): వెల్గటూర్ మండలంలో ఐ.కే.పీ ఆధ్వర్యంలో ఎండపల్లి, గుల్లకోట, చర్లపల్లి, మూడు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలను ఎం.పి.పి కూనమల్ల లక్ష్మీ లింగయ్య, జెడ్.పి టి.సి.బి.సుధారాణి రామస్వామి శుక్రవారం రోజు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, రైతుబంధు అధ్యక్షులు చుక్క శంకర్రావు,సింగిల్ విండో అధ్యక్షులు గూడ రామ్ రెడ్డి, మూడు గ్రామాల సర్పంచులు మారం జలంధర్ రెడ్డి, పొన్నం స్వరూప తిరుపతి గౌడ్, పడిదం బుచ్చమ్మ,తె.రా.స మండల శాఖ అధ్యక్షులు సింహాచలం జగన్, కో ఆప్టెడ్ ఎం.డీ రియాజ్, జగన్ మోహన్ రెడ్డి, దుర్గం శ్రీనివాస్, పడిదం వెంకటేష్, పడిదం మొగిలి, ఆదే శంకర్, ఏ.పి.ఎం చంద్రకళ, ఆర్.ఐ స్వామి, సీ.సీ రాణి,ఏ.ఇ.ఓలు అనూష, అజయ్, రైతులు నాయకులు పాల్గొన్నారు.



## కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఇబ్రహీంపట్నం అక్టోబర్ ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొహమ్మద్ యూసఫ్ గారికి అభినందనలు తెలియజేసిన ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ కౌన్సిలర్ మోహన్ నాయక్ మరియు కాంగ్రెస్ నాయకులు ఎం డీ ఫిరోజ్ ఆకుల నందు నరాల విద్య సాగర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా సంఘం

## సభ్యునిగా గడ్డం వినోద్ నియామకం



బెల్లంపల్లి, నవంబర్ 5, ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా సంఘం సభ్యునిగా మాజీ మంత్రి గడ్డం వినోద్ ను కేంద్ర నాయకత్వం నియమించినట్లు ఆయన తెలిపారు. బుధవారం నాడు బెల్లంపల్లిలో తన నివాసంలో పత్రికల వారితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యునిగా తను నియమించినట్లు ఉత్తర్వులు అందాయని, క్రమశిక్షణ సంఘంలో సభ్యునిగా తనను ఎంపిక చేసినందుకు పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, కెసిఆర్ వేణుగోపాల్ కు, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ కు, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో పదవి కట్టబెట్టినందుకు వారి ఆదేశానుసారం నడుచుకుంటూ పార్టీ ప్రతిష్ట కు భంగం కలగకుండా తన వంతు సేవలు అందిస్తానని ఆయన తెలిపారు.

## మంత్రి మల్లారెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన

## కార్పొరేటర్ మహేశ్వరి కృపసాగర్ ముదిరాజ్



మేడిపల్లి, నవంబర్5 (ప్రజాపాలన ప్రతినిధి) దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ కార్పొరేటర్ దొంతరబోయిన మహేశ్వరి కృపసాగర్ ముదిరాజ్ కార్మికశాఖ మంత్రి వర్యులు చామకూర మల్లారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేటర్ బందారం శ్రీదేవి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఆర్ఎస్ నాయకులు

## నేర్ధం భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలు



మేడిపల్లి, నవంబర్5 (ప్రజాపాలన ప్రతినిధి) టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి, నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ నేర్ధం భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు చిల్కానగర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లెట నర్సింగరావు, టీఆర్ఎస్ నాయకులు సత్య రాజు గౌడ్, కొంపల్లి రవీందర్ ముదిరాజ్, శ్రవణ్ గౌడ్, నారాయణ రెడ్డి, వీరేందర్ రెడ్డి, భూత్పూర్ నవీన్, ప్రసాద్ గౌడ్, రామకృష్ణ, హరిలు చిలకానగర్ ఆదర్శ నగర్లో గల నోవా బెంక్విట్ హాల్ ముందు సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి నేర్ధం భాస్కర్ గౌడ్ తో కలిసి పూలమాలలు వేసిన అనంతరం నేర్ధం భాస్కర్ గౌడ్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని కలిసి ఆయన ఆశీర్వాదాన్ని తీసుకున్న భాస్కర్ గౌడ్.

## పేద కుటుంబానికి జనసేన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం..



తల్లాడ, నవంబర్ 5 ( ప్రజాపాలన న్యూస్ ): సత్తుపల్లి పట్టణంలో ఇటివల రోడ్డు ప్రమాదానికి గురైన నజీర్ అపస్మారక స్థితిలో ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకి 8లక్షల వరకూ ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. ఈ నేపథ్యంలో నజీర్ ది నిరుపేద కుటుంబం కావడం తండ్రి కాన్సర్ వ్యాధితో మృతి చెందడంతో తల్లిపై ఈ భారం పడింది. ఆమె ఆయా గా పనిచేస్తుంది. ఈ విషయం తెలుసుకున్న పెనుబల్లి మండల జనసేన పార్టీ నాయకులు ఆషాఖాన్ (స్వచ్ఛంద సంస్థ)చేతులమీదుగా 5వేలు రూపాయలు నజీర్ తల్లి రజియా కి అందజేశారు. అనంతరం జనసేన నాయకులు నాళ్ళ నాగేశ్వరరావు, జిల్లేళ్ళ మహేష్ బాబు మాట్లాడుతూ ఈ నిరుపేద కుటుంబానికి ప్రతిఒక్కరూ తమకు తోచిన విధంగా సాయం అందించాలని కోరారు. భవిష్యత్తులో ఈ కుటుంబానికి మరింత అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాళ్ళ నాగేశ్వరరావు, జిల్లేళ్ళ మహేష్ బాబు, షేక్ యాకుబ్ పాషా, పోతురాజు పుల్లారావు(శివ గౌడ్) తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## 1949-59 - చరిత్ర నేపథ్యం

1949లో పుట్టిన నాపై చుట్టూతా వున్న పరిసరాలు, బంధుమిత్రులు, కులం, మతం, పాఠ్యపుస్తకాలు, గ్రంథాలయాలు, పత్రికలు, సాహిత్యం వేసిన ప్రభావం నన్ను తీర్చిదిద్దుతూ వచ్చాయి. ఏ వయస్సుకు ఆ వయస్సు తాలూకు ఆసక్తి, అవసరాలు, అనుభూతులు, స్థానిక లభ్యత ననుసరించి నాజీవితం కొనసాగుతూ వచ్చింది. కులమూ, మతమూ, ప్రాంతము, భాష, సంస్కృతీ అలా పుట్టుక, పెరుగుదలలో భాగంగా ప్రభావం వేస్తూ వచ్చాయి. పద్మశాలి కులం, కులవృత్తి పతనావస్థ, నిరుద్యోగం, సామాజిక చైతన్యం నా జీవితాన్ని అనేక మలుపులు తిప్పింది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## రైతులకు అవగాహన సదస్సు



ఇబ్రహీంపట్నం నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి : గురువారం రోజు యాచారంమండలం , యాచారం గ్రామ, వ్యవసాయశాఖ ఏఈ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో వానాకాలం పంటలపై రైతు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. రైతు అవగాహన సదస్సుకు ముఖ్యఅధితులుగామండల అధ్యక్షురాలు , ఎంపీపి కొప్పుసుకన్యభాషా గారిని ఆహ్వానించడం జరిగింది. ఈ యొక్కకార్యక్రమాని ఉద్దేశించి కొప్పుసుకన్యభాషా మాట్లాడుతూ గతంలోధాన్యం కొనుగోలోకేంద్రాలు ఎక్కువ లేకపోవడంతో రైతులకు అత్యధికంగా పంట నష్టం జరగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు, కాబట్టీ రైతువేదిక కేంద్రాలను పెంచాలని, అలాగే వానాకాలం పంటలను రైతువేదిక లో నిల్వ వుండేవిదంగా,అలాగే కురాగాయలనుకుడా పండించేవిదంగా రైతులు పండించాలని కోరారు కొనుగోలు ధాన్యం కేంద్రాలలో సీరియల్ నెంబర్లలో అవకతవకలు జరిగాయని తెలియజేశారు. అలాంటి అవకతవకలు జరగకుండా చూసుకొని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలుచేయలని, ఎంపీపీ కొప్పుసుకన్యభాషా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వ్యవసాయ శాఖ అధికారులనుకోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో %జూఖుఎం% చైర్మన్ తోటిరెడ్డి రాజేందేరెడ్డి, రైతు బంధు కో ఆర్టినేటర్ కొంగళ్ల జోగిరెడ్డి, వెంకటేష్ గారు వివిధ గ్రామాల సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, రమేష్ , బాషయ్య, నర్సింహారెడ్డి గారు, వ్యవసాయ %ఖవశీ% శ్రీలక్ష్మి ,గాయత్రి, వివిధ గ్రామాల రైతులు,యదగిరిరెడ్డి, నాగటి యాదయ్య, తాంద్ర రవి, రాఘవరెడ్డి, పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



మధిర నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి : మధిర అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా తొలి రోజు నిర్వహించిన పూజల్లో పసురా గ్రూప్స్ ఆఫ్ చైర్మన్ పబ్బతి రవి సాక్షి మధిర ఆర్సి ఇంచార్జ్ అట్లూరి సాంబి రెడ్డి పాల్గొన్నారు. దేవస్థానం కమిటీ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతిరోజు మండల పూజా కార్యక్రమం లో భాగంగా అన్నదానం చేస్తున్నట్లు తెలిపారుఅదేవిధంగా కార్తీక మాసం ఈ రోజు కార్తీక మాసం తొలి రోజు కావటంతో అయ్యప్ప మాల దారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దేవస్థానం ధర్మకర్తల వారు తెలిపారుఈ కార్యక్రమంలో ధర్మకర్త చలవాది శ్రీనివాసరావు గురు స్వాములు వంకాయలపాటి వెంకట నాగేశ్వరావు, బత్తుల శ్రీనివాసరావు, శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు, మైనీడు జగన్ మోహన్ రావు

## దీపావళి వేడుకల్లో పాల్గొన్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర నవంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: మధిర పట్టణంలోని పార్టీ కార్యాలయంలో దీపావళి వేడుకల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు పాల్గొని పటాకులను కాల్చి స్వీట్స్ పంచారు..ఈ దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగు నింపాలని కోరుతూ దీపావళి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని, పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సూచించారుఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల రావూరి శీను వెంకటేశ్వరరావు చిత్తూరు నాగేశ్వరరావు హరిగా శ్రీనివాసరావు రాఘవరావు కృష్ణ ప్రసాద్ నరసింహ మూర్తి బి.వి.ఆ హార్. కృష్ణ ఎర్రుపాలెం మండల టిఆర్ఎస్ అధ్యక్షులు మల్లాది వాసు తదితరులు నాయకులుపాల్గొన్నారు

## సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా గుర్రం జంగయ్య ఎన్నిక



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి : తుర్కయంజాల్ మున్సిపల్ ప్రాంతంలో పని చేస్తున్న భవన నిర్మాణ రంగంలో భాగమైన సెంట్రింగ్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్ నేతృత్వంలో ఈరోజు కమ్మగూడలోని సుభాష్ నగర్ లో స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో పనిచేస్తున్న సెంట్రింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది కార్మికులు సంఘటితంగా ఉంటే తప్ప సమస్యలు పరిష్కరించుకోలేమని కార్మికులంతా ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం సెంట్రింగ్ కార్మికుల నూతన కమిటీని సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.లికమిటీకి గౌరవ అధ్యక్షులుగా సిఐటియు నేత డి.కిషన్ ఎన్నిక కాగా అధ్యక్షులుగా గుర్రం.జంగయ్య గారు సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా చెక్క రమేష్, బొడ్డు.కృష్ణ ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా సామ.నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జొన్నాడ ఓంరెడ్డి, సహాయ కార్యదర్శులుగా డి.రమేష్, నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కె.రమేష్ లతో పాటు కోశాధికారిగా ఎస్.మహేందర్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది .

## నామా చొరవతో చెక్కుల పంపిణీ



ఎర్రుపాలెం నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని గురువారం రోజున ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వర రావు చొరవతో, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సూచనల మేర శకునవీడు గ్రామం లో సైకిల్ మీద వెలుతుండగా ప్రమాదానికి గురై ఆసుపత్రి పాలైన రైతు యరమల హుస్సేన్ రెడ్డి కి సియం సహాయ నిధి ద్వారా (34000) ముప్పై నాలుగు వేల రుపాయల చెక్కును సర్పంచ్ యరమల విజయ భాస్కర రెడ్డి చేతుల మీదగా అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం వైస్ యమ్.పి.పి స్నురానేని రామకోటేశ్వరరావు, టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు పంభి సాంబశివరావు, మండల పార్టీ కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ చిరంజివి, గ్రామ శాక ఉపాధ్యక్షుడు దోరెడ్ల రాంబాబు, చావా వేణు, మరియు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ధారూర్ మండల కేంద్రంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు

### ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల రఘువీరా రెడ్డి



వికారాబాద్ బ్యూరో నవంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదినం నవంబర్ 8ని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నామని ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల రఘువీరారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 7 వ తేదీ ఆదివారం, 8 వ తేదీ సోమవారం రెండు రోజులలో పురుషులకు, మహిళలకు రెండు విభాగాలలో పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు. ఆసక్తి గల వాలీబాల్ క్రీడాకారులు వచ్చిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనే జట్ల సభ్యులకు భోజన వసతి సదుపాయం కల్పించబడునని స్పష్టం చేశారు. టోర్నమెంట్ లో విజయం సాధించిన జట్టు సభ్యులకు నగదు పారితోషికంతో పాటు మెమొంటో అందజేస్తామని చెప్పారు. పురుషుల విన్నర్స్ జట్టుకు రూ. 51,111 లు. రన్నర్స్ జట్టుకు రూ. 25,101 లు. మహిళల విన్నర్స్ జట్టుకు రూ. 21,000 లు. రన్నర్స్ జట్టుకు రూ. 11,000 లు. వీటితో పాటు బెస్ట్ ఆల్ రౌండర్, బెస్ట్ షూటర్, బెస్ట్ బూస్టర్ బహుమతులను కూడా అందజేయడునని తెలిపారు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. తమ పేర్లను నమోదు చేసుకోవడానికి ఎ.ప్రవీణ్ రెడ్డి 98668 67711. మహమ్మద్ జాకీర్ 95730 05622. మహిపాల్ రెడ్డి 95590 70373. రాకేష్ రెడ్డి 99080 11771 లను సంప్రదించాలని సూచించారు.

## నిరుపేదలకు అన్నదానం



మధిర నవంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: దీపావళి పర్వదినం సందర్భంగా మరియు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి తిరునక్షత్రం మహోత్సవం సందర్భంగా మెయిన్ రోడ్ నందు స్వామి వారి శిష్యులు శ్రీమాన్ మిట్టపల్లి శ్రీనివాసరావు ధర్మపత్ని పద్మావతి ఆర్థిక సహకారంతో నిరుపేదలకు మరియు యాచకులకు అన్నప్రసాద వితరణ జరిగింది ఈ కార్యక్రమంలో లో వికాస తరంగిణి మధిర శాఖ అధ్యక్షులు కుంచం కృష్ణారావు మరియు కమిటీ సభ్యులు కపిలవాయి జగన్ మోహన్ రావు చారు గుండ్ల నరసింహమూర్తి గుండెల సూర్యప్రకాశరావు గుగ్గిలం రంగనాయకులు దాచేపల్లి ముత్యాలు నంబూరు మురళి మిట్టపల్లి నాగ తదితరులు పాల్గొన్నారు

## విజయవంతంగా రెండో డోసు పూర్తి చేసుకున్న మండల విలేకరు



ఎర్రుపాలెం నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: శుక్రవారం రోజున మండల ప్రజా పాలన రిపోర్టర్ రత్నకిషోర్ వ్యాక్సిన్ రెండవ డోసు ను బనిగండ్లపాడు ప్రభుత్వ ఆసుపత్రి నందు పూర్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా వ్యాక్సిన్ వేసుకోవాలని, ఎటువంటి అపోహలకు పోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ రత్నమ్మ, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నమస్తే పీర్జాదిగూడ కార్యక్రమంలో ప్రజా సమస్యలపై మేయర్ వెంకట్ రెడ్డి పర్యటన



మేడిపల్లి, నవంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :నమస్తే పీర్జాదిగూడ కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని15వ డివిజన్లో నెలకొన్నన ప్రజా సమస్యలపై మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణా రావు, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ తో కలిసి మేయర్ జక్క వెంకట్ పర్యటించారు. ఈ మేరకు వారు విహారిక కాలనీ రోడ్డు నెం.1 నుండి పాదయాత్ర ప్రారంభించారు. 110 కోట్లతో స్ట్రామ్ వాటార్ డ్రైన్ మంజూరైనందుకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా, డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.ఈ పర్యటనలో మున్సిపల్ డిఈ శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు బండారి రవీందర్, పప్పుల అంజిరెడ్డి, మాడుగుల చంద్రారెడ్డి, ఎఈ వినీల్ , వివిధ డిపార్టుమెంట్ల అధికారులు, సిబ్బంది, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు, వార్డు కమిటీ సభ్యులు, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## మాటూరు పేట గ్రామంటిడిపి నాయకునీ కుటుంబానికి పరామర్శ



మధిర నవంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి :ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాటూరు పేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దొండపాటి కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగీసెట్టి కోటేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారూ నాగేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు గ్రామస్తులు మాదల రామారావు,మాదల రాంబాబు, బొల్లెద్దు సుందరరావు తదితరులు ఉన్నారు.






# కెరీర్ పైనే నాగ చైతన్య పూర్తి శ్రద్ధ



వ్యక్తిగత జీవితాన్ని.. వృత్తిగత జీవితాన్ని సపరేట్ గా చూడకపోతే ఏ ఒక్కటి డిస్ట్రబ్ అయినా రెండో పనికి ఇబ్బంది. తీవ్ర ఆటంకం ఎదురవుతుంది. తద్వారా ఇతర పరిణామాల్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇదే కోణంలో ఆలోచించి నాగచైతన్య – సమంత .. ఇటీవల కెరీర్ పైనే దృష్టి సారిస్తున్న సంగతి తెలిసిందే. గత కొంతకాలంగా సమంత వరుస విహార యాత్రలతో బిజీ అయిపోయి అన్నిటినీ మర్చిపోతోంది. తదుపరి నగరంలో అడుగుపెట్టగానే సినిమాలతో బిజీ అయిపోయేందుకు వరుస కమిట్ మెంట్లకు సంతకం చేసింది.నాగచైతన్య కూడా ఇంచుమించు అదే విధంగా కెరీర్ పై శ్రద్ధ పెట్టారు. అనవసరమైన వివాదాలకు తావివ్వకుండా తన పని తాను చేసుకుపోతున్నారు. ప్రస్తుతం అతడు విక్రమ్.కె దర్శకత్వంలో థాంక్యూ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. నాగ చైతన్య – రాశి ఖన్నా ఈ చిత్రంలో జంటగా నటిస్తున్నారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన చాలా భాగాన్ని చిత్ర యూనిట్ పూర్తి చేసింది. త్వరలో మూడు రోజుల షూటింగ్ కోసం యూనిట్ రాజమండ్రి వెళ్లనుంది. రాజమండ్రి షెడ్యూల్ తర్వాత థ్యాంక్యూ టీమ్ ఒక ముఖ్యమైన ప్యాచ్ వర్క్ షెడ్యూల్ కోసం గంభీరమైన మైసూర్ నగరానికి వెళ్లనుంది. ఈ షెడ్యూల్ తో షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. పూర్తి స్థాయిలో పోస్ట్ ప్రొడక్షన్ పనుల కోసం టీమ్ హైదరాబాద్ కు తిరిగి వస్తుంది.ఇటీవల లవ్ స్టోరి చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న చైతన్య కెరీర్ పరంగా బెస్ట్ ఫేజ్ లో ఉన్నారనే చెప్పాలి. ఇంతకుముందు అతడు ఆశించిన మాస్ ఇమేజ్ దక్కకపోయినా క్లాసీ హీరోగా తన బాడీ లాంగ్వేజ్ కి తగ్గట్టుగా ప్రేమకథల్ని ఎంచుకుని విజయాలు అందుకుంటున్నాడు. అమీర్ ఖాన్ లాల్ సింగ్ చద్దా చిత్రంతో బాలీవుడ్ లోనూ అతడు అడుగుపెడుతున్నాడు. ఇటీవల లవ్ స్టోరి ప్రమోషన్స్ కి అమీర్ హైదరాబాద్ కి విచ్చేసిన సంగతి తెలిసిందే. అలాగే బంగార్రాజు చిత్రంలో కింగ్ నాగార్జునతో కలిసి చైతన్య నటిస్తున్నాడు. బంగార్రాజులో చైతూ నెవ్వర్ బిఫోర్ అనిపించే పాత్రలో కనిపిస్తారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# జక్కన్న కోసం మహేష్ త్యాగం

దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి అంటే మహేష్ కి ఎంతటి గౌరవమో తెలిసినదే. అలాగే మహేష్ అంటే రాజమౌళికి అంతే గౌరవం.. అంతకుమించిన అభిమానం. ఆ ఇద్దరి కలయికలో తదుపరి భారీ పాన్ ఇండియా సినిమాకి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ప్రతిష్ఠాత్మక ఆర్.ఆర్.ఆర్ తర్వాత రాజమౌళి మహేష్ తో సినిమానే పట్టాలెక్కిస్తారని కథనాలొస్తున్నాయి.ఇదే క్రమంలో మరో ఆసక్తికర విషయంపైనా మహేష్ అభిమానుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. నిజానికి రాజమౌళి కోసం పదే పదే మహేష్ చేస్తున్న త్యాగం ఇప్పుడు చర్చకు వచ్చింది. ఇంతకుముందు దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి రిలీజ్ సమయంలో తన సినిమా శ్రీమంతుడుని



వాయిదా వేసుకున్న సంగతి తెలిసిందే. బాహుబలి రిలీజ్ తేదీతో సర్దుబాటు చేసుకుని మహేష్ శ్రీమంతుడిని ఆలస్యంగా విడుదల చేశారు. ఇప్పుడు అదే తీరుగా జక్కన్న తెరకెక్కించిన ఆర్.ఆర్.ఆర్ కోసం తా న ం నటించిన సర్కార్ వారి ఎ ా ట చిత్రాన్ని సంక్రాంతి బరి న ం ం చి తప్పించేందుకు ఒప్పుకున్నారు మహేష్. గౕ తౕ కొద్దిరోజులుగా సర్కార్ వారి పాట చిత్రాన్ని సమ్మర్ కి వాయిదా వేశారని కథనాలొస్తున్న సంగతి తెలిసిందే. తాజా సమాచారం మేరకు ఈ చిత్రాన్ని రాజమౌళి బృందం అభ్యర్థన మేరకు వాయిదా వేసారని తెలుస్తోంది. తెలుగు నూతన సంవత్సర ఉగాది తర్వాత ఒక రోజు ఏప్రిల్ 1న వస్తుందిని సమాచారం. 2022 సమ్మర్ లో విడుదలయ్యే తొలి అతిపెద్ద చిత్రమిదేనని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే సర్కార్ వారి పాట చిత్రాన్ని వాయిదా వేస్తున్న విషయంపై పరశురామ్ అండ్ టీమ్ మరోసారి క్లారిటీనిస్తుందేమో చూడాలి.భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా వస్తున్న సర్కారు వారి పాటలో మహేశ్ బాబు బ్యాంక్ మేనేజర్ వారసుడి పాత్రలో నటిస్తున్నారని కథనాలొస్తున్నాయి. బ్యాంకింగ్ రంగంలోని స్కామ్ ల నేపథ్యంలో ఆద్యంతం రక్తి కట్టించే కథాంశంతో ఈ చిత్రాన్ని పరశురామ్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో మహేష్ లేడీ లవ్గా కీర్తి సురేష్ నటిస్తోంది. ఇప్పటికే స్పెయిన్ షూటింగ్ షెడ్యూల్ పూర్తయింది . చిత్ర బృందం తిరిగి నగరానికి చేరుకుంది. ఇంతకుముందు ముఖ్యంగా మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన టీజర్ కి అద్భుతమైన స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ట్రేడ్ వర్గాల్లోనూ ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఒక్క నవ్వుతో వెయ్యి దివ్వెలు వెలిగించిన పవన్ బ్యూటీ



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన తీన్ మార్ చిత్రంలో నటించింది కృతి కర్భంద. జయంత్.సి.ఫరాన్జీ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం అందుకోలేదు. సుమంత్.. కళ్యాణ్ రామ్ లాంటి స్టార్ల సరసన నటించింది. కానీ టాలీవుడ్ లో ఆశించిన స్టార్ డమ్ ని అందుకోలేకపోయింది. మధ్యలో చరణ్ బ్రూస్ లీ చిత్రంలో సిస్టర్ పాత్రలో నటించినా అదీ కెరీర్ కి ఏమాత్రం కలిసి రాలేదు. అదంతా గతం అనుకుంటే ప్రస్తుతం కృతి బాలీవుడ్ సహా తమిళం.. కన్నడలో బిజీ బిజీ. హిందీ పరిశ్రమలో పలు క్రేజీ చిత్రాల్లో నటిస్తూ క్షణం తీరిక లేనంత బిజీగా ఉంది. కృతి నటించిన భారీ మల్టీస్టారర్ హౌస్ ఫుల్ 4 తనకు గ్లామరస్ నాయికగా గుర్తింపు తెచ్చింది. బాలీవుడ్ లోనే పాగల్ పానీ.. చెహ్రే లాంటి క్రేజీ చిత్రాల్లో నటిస్తోంది. అనీల్ కపూర్–జాన్ అబ్రహాం– అర్షద్ వార్సీ లాంటి స్టార్లతో కలిసి పాగల్ పానీ లాంటి భారీ చిత్రంలో కృతి నటిస్తోంది. ఇక వీటితో పాటే తమిళంలో వాన్ అనే చిత్రంలోనూ నటిస్తూ బిజీగా ఉంది. దుల్కార్ సల్మాన్ – కళ్యాణి ప్రియదర్శిని ఈ చిత్రంలో నాయకానాయికలు. కృతి ఇందులో ఓ కీ రోల్ పోషించనుందని తెలుస్తోంది.ఇంత బిజీగా ఉంటూనే నిరంతరం ఫోటోషూట్లతోనూ సామాజిక మాధ్యమాల్లో అభిమానులకు టచ్ లో ఉంటోంది. తాజాగా ఈ అమ్మడు ఓ ట్రెడిషనల్ లుక్ వైరల్ గా మారింది. దీపావళి వేళ ఆ నవ్వుతోనే దివ్వెలు వెలిగించేసింది కృతి. చీరలో సాంప్రదాయాన్ని తిరిగి తెచ్చినా హాట్ కంటెంట్ ని బోల్డ్ అప్పియరెన్స్ ని మాత్రం విడిచిపెట్టలేదు ఈ బ్యూటీ.

# మతులు చెడగొడుతున్న రొమాంటిక్ బ్యూటీ



ఢిల్లీ బ్యూటీ కేతికశర్మ రొమాంటిక్ చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైన సంగతి తెలిసిందే. అమ్మడు తొలి సినిమాతోనే గ్లామర్ డాళ్ గా ప్రూవ్ చేసుకుంది. మంచి పెర్ఫార్మర్ గాను పేరు దక్కించుకుంది. ఇక నార్త్ బ్యూటీ తెరపైనా తెరవెనకా గ్లామర్ ఎలివేషన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. రొమాంటిక్ వెనుకుంది డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ కాబట్టి మడికట్టుకుని కూర్చుంటానంటే కుదరదు. పెద్ద తెరపై అన్నిటినీ వడ్డించాల్సిందే. రొమాంటిక్ లో దేనికీ అడ్డు చెప్పలేదు ఈ కుర్రబ్యూటీ. సినిమాకు డివైడ్ టాక్ వచ్చినా అందులో నటీనటులకు మంచి పేరొచ్చింది. పూరి సినిమాలో ఛాన్స్ అనగానే కేతిక టాలీవుడ్ అంతటా రిలీజ్ కి ముందే ఫేమస్ అయిపోయింది.ఆ సంగతిని పక్కనపెడితే కేతిక నిరంతరం సోషల్ మీడియాల్లో హాట్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. తాజా టెంప్టింగ్ ఫోటోషూట్ ఒకటి ఇన్ స్టాలో వైరల్ గా మారింది. కేతిక ఎంతో ఠీవిగా కెమెరాకు ఫోజులిచ్చింది. ఇందులో అమ్మడు సిమెంట్ కలర్ ఫ్యాంట్... ఎల్లో స్కిన్ టైట్ డిజైనర్ టాప్ ని ధరించింది. అలాగే లెదర్ కోట్ ని ధరించింది. కేతిక కళ్లలో ఏదో గమ్మత్తైన స్పైసీనెస్ దాగి ఉంది. ఇందులో కేతిక చబ్బీ లుక్ లో ఆకట్టుకుంది. ఈ ఫోటో పై నెటిజనుల కామెంట్లు ఆసక్తికరం. కెరీర్ ఇప్పుడే మొదలైంది. పూర్తి స్థాయిలో ఇంకా అందాల విందు చేయలేదు. భవిష్యత్ లో కేతిక నుంచి మరింతగా గ్లామ్ షోని ఆశించవచ్చు. ప్రస్తుతం తెలుగులో యువహీరోల సరసన కేతిక నటిస్తోంది. ఇక కేతిక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం యంగ్ హీరో నాగశౌర్య సరసన లక్ష్యలో నటిస్తోంది. ఇది స్పోర్ట్స్ డ్రామా కౕ ద:ా ం శౕ ం తో తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాకు మంచి బజ్ ని తీసుకొచ్చాయి. ధీరేంద్ర సంతోష్ అనే కొత్త కుర్రాడు దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్..నార్త్ స్టార్ ఎంటర్ టైన్ మెంట్స్ ఎల్ ఎల్ పీ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నవంబర్ 12న చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

# నారీ నారీ నడుమ ఏజెంట్ విన్యాసాలు



అక్కినేని అఖిల్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ముందే ఊహించినట్టుగానే అతడు తన కెరీర్ నాలుగో సినిమాతో విజయం అందుకున్నాడు. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అతడికి సంతృప్తికరమైన విజయాన్ని ఇచ్చింది. కరోనా క్రైసిస్ లోనూ ఈ సినిమా ఆశించిన విజయం సాధించడం అక్కినేని కాంపౌండ్ లో ఉత్సాహాన్ని పెంచింది. ప్రస్తుతం అఖిల్ ఏజెంట్ చిత్రంతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. సురేందర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఈ చిత్రంతోనూ బ్లాక్ బస్టర్ విజయం అందుకుని ఇండస్ట్రీలో తన ర్యాంక్ ని మెరుగుపరుచుకునేందుకు యువహీరో అఖిల్ కలలుగంటున్నాడు.ఇక ఈ చిత్రంలోనూ కథానాయికలతో ఘాటైన రొమాన్స్ కి అఖిల్ రెడీ అవుతున్నాడు. ఇప్పటికే సినిమాకి సంబంధించిన కీలకమైన యాక్షన్ ఎపిసోడ్స్ ని .. తీర ప్రాంతంలో పోర్ట్ ఏరియాల్లో తెరకెక్కించిన సంగతి తెలిసిందే. స్పై థ్రిల్లర్ కాన్సెప్టుతో రూపొందుతున్న ఈ చిత్రంలో ఇద్దరు హాట్ గాళ్స్ అఖిల్ తో రొమాన్స్ చేస్తారని సమాచారం. ఇప్పటికే ముంబై సూపర్ మోడల్ సాక్షి వైద్య కథానాయికగా ఎంపికైంది. మరో హీరోయిన్ గా తమిళ యువ నటి అతుల్య రవి ఖాయమైందని సమాచారం. సాక్షి వైద్యకు డెబ్యూ చిత్రం కాగా.. అతుల్య తమిళంలో ఇప్పటికే కథానాయికగా రాణిస్తోంది. అడుత సత్తై – నాడోడిగళ్ 2–కాదల్ కన్ కట్టుదే– యెమాలి వంటి తమిళ చిత్రాలలో కనిపించింది. ఎవరు మొదటి నాయిక ఎవరు రెండో నాయిక అన్నదానిపై ప్రస్తుతం గుసగుసలు వినిపిస్తున్నాయి.కథానాయికల లుక్ లాంచ్ లకు సమయమాసన్నమైందని కథనాలొస్తున్నాయి. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్ టైన్ మెంట్స్ – సురేందర్ 2 సినిమా సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సూరి స్నేహితుడు వక్కంతం వంశీ ఈ చిత్రానికి కథను అందించారు. ఎస్.ఎస్.థమన్ సంగీతం సమకూరుస్తున్నాడు. స్పై థ్రిల్లర్ చిత్రాల్లో ఏజెంట్ అత్యంత రిచ్ లుక్ తో గ్రాండియర్ గా ఉంటుందని సమాచారం. ఈ సినిమాకి ఎంపిక చేసుకున్న లొకేషన్లు విజువల్ గా అద్భుతంగా ఉంటాయని తెలుస్తోంది.

బుడాపెస్ట్ షెడ్యూల్ దాదాపు పూర్తి

స్పై థ్రిల్లర్ మూవీ ఏజెంట్ కి సంబంధించిన ప్రతి వార్తా అభిమానుల్లో సంచలనంగా మారుతోంది. ఇటీవల గత కొంతకాలంగా యూనిట్ ప్రస్తుతం హంగేరిలోని సుందరమైన యూరోపియన్ నగరమైన బుడాపెస్ట్ లో షూటింగ్ జరుపుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో మాలీవుడ్ మెగాస్టార్ మమ్ముట్టి ఆర్మీ ఆఫీసర్ గా అఖిల్ కి మెంటార్ గా కనిపించనున్నారు. తాజా అప్ డేట్ ప్రకారం.. మమ్ముట్టి పై బుడాపెస్ట్ లో కీలకమైన చిత్రీకరణను పూర్తి చేశారు. ఆయన ఇప్పుడు కొచ్చికి తిరిగి వచ్చారు. అఖిల్ –విదేశీ స్టంట్ మెన్ లతో కూడిన యాక్షన్–ప్యాక్డ్ సీక్వెన్స్ ను కొనసాగించనున్నారు. ఆల్మోస్ట్ షెడ్యూల్ పూర్తయిందని సమాచారం. బ్యాచిలర్ సక్సెస్ నేపథ్యంలో ఏజెంట్ బిజినెస్ పైనా భారీ అంచనాలు పెరిగాయి.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989